ప్రకటన
మా శాశ్వతాదారులందరు వారి ఆర్డర్లను నేరుగా
మదాని బిస్కట్ ఫ్యాక్టరీ
12, పూనమల్లి హైరోడ్ అబుంజికరై, కీల్పాక్, మద్రాసు
వారికే పంపుగాన కోరుచున్నాము. ఈ ఫ్యాక్టరీ గొప్పరకము బిస్కట్లు, నుక్లోస్, రెస్కో, బాన్క్లీ, మిల్కో, సేవరీ మరియు విక్టరీ రకాల టిన్ క్రీముకు ప్రసిద్ధి పొందియున్నది.
ఆర్డర్లు అన్నివెంటనే గమనింపబడును. ఒకసారి ఆర్డరుయిచ్చి గుణము కనుగొనవచ్చును.

Reg. No. 1118.
విడిపత్రిక ఒకఆణా.
ఆంధ్రపత్రిక
300035
Founder : K. NAGESWARA ROW
VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 30-10-1944 No. 170

పూచీ యివ్వబడు
ఉత్తమ తరగతి వజ్రములు
కనీసపు ధరలు
బాపాలాల్ & కంపెనీ (స్థాపితము 1910)
(సరాసరి దిగుమతి చేయువారు)
రత్న బజారు, మద్రాసు.

తూ. ప్రష్యాలో తీవ్రయుద్ధం

డాన్జిగ్, జర్మనీలనుండి అదనపు సేన

విజయసాధనకు హిట్లర్ తన సర్వస్వాన్నీ ఒడ్డుతున్నాడు

మాస్కో, అక్టోబరు 28 : జర్మనీ ద్వారంవద్దకు సోవియటు సేనల బ్రహ్మాండముగా చొచ్చి పలుచోట్లలో ఏకకాలమున దెబ్బతీయుటద్వేశ్యంలో స్టాలిన్ తలపెట్టిన గొప్ప వ్యూహం యిపుడు ఆకృతిదాల్చుచున్నది. యూరోపు తూర్పు రంగమున 15 వేల మైళ్ల పొడుగులో అసంఖ్యాకమగు సోవియటుబలాలు హిట్లరు కీలక స్థానములపై ముట్టడులు సాగిస్తున్నవి. తూర్పు ప్రష్యా, హార్వే, మధ్య యూరోపు ప్రాంతాలలో, సోవియటు జరపుచున్న యీ దాడులు జర్మనీ హృదయం మీద దెబ్బతీయనుద్దేశింపబడినవి. జర్మనీని అన్నిదిశలనుండి చుట్టుముట్టాలనే మిత్రవ్యూహం కొనసాగించుటకు రష్యా యీ రీతిగా తోడ్పడుచున్నది.

జర్మన్ అదనపుబలాలు వస్తున్నవి. తూర్పు ప్రష్యాయుద్ధంలో గత 7 రోజులుగా 900 పాంజర్లు నష్టపడుచున్నవి. రష్యన్ వాహినుల గమనమును అడ్డుటకు హిట్లరు తన సైనికోద్యోగులతో ఆలోచించి తూర్పుప్రష్యా యుద్ధానికి అక్కడి తన రిజర్వుసేనల పంపనిశ్చయించాడని మాస్కో రేడియో యీరాత్రి దెలిపెను. తూర్పు ప్రష్యా రిజర్వుసేనలను భర్తీచేయుటకు డాంజిగ్ బ్రెస్లామధ్య జర్మనీప్రాంతాల నుండి సేనలు మార్చబడును.

ప్రపంచంలో కనివిని ఎరుగని బలవత్తరమైన రక్షణశ్రేణి జర్మనులు యీతూర్పు ప్రష్యాలో నిర్మించుకొనియున్నారు. ఈ శ్రేణి 60 మైళ్ళ వెడల్పు కలదై యున్నది. అభేద్యమైన రక్షణస్థావరాలు ఫిరంగిస్థావరాలు, కందకశ్రేణులు, టాంకులు పడద్రోసే కూపములు, మున్నగు సాధనోపాయాలుకల మూడుపరుసలగల శ్రేణులు దాటిన తరువాతనే రష్యనులు కోనిగ్స్బర్గుచేరే అవకాశము కలుగును. బర్లిన్ రక్షణ తూర్పు ప్రష్యా యుద్ధం మీద ముఖ్యంగా ఆధారపడియుందని జర్మనులకు తెలిసిన విషయమే. అందుచేతనే హిట్లరు యీ యుద్ధంలోకి తన సర్వస్వము యిపుడు ఒడ్డుచున్నాడు.

జర్మనుసేనలు ఎడతెగకుండా తిరుగుదాడి మీద తిరుగుదాడి సాగిస్తున్నవి. కాని సోవియటుశతఘ్నుల అగ్నిగోళములవల్ల వారికి విశేషనష్టాలు కలుగుచున్నవి. గత 24 గంటలుగా జర్మనులు ప్రతి గంటకూ ఒక తిరుగుదాడి 70 టాంకులతో జరిపారు.

జెకోస్లావకియా సేనల ప్రధాన కార్యాలయం ఖాళీ

జెకోస్లావకియా సేనలు జాంస్కాబిస్ట్రికా అను తమప్రధాన కార్యాలయమును ఖాళీచేసి కొండలలో కొత్తస్థానమును ఏర్పరచుకొన్నవని ఒకప్రకటన దెలిపెను (రాయిటరు.)

ఢిల్లీ అసెంబ్లీలో ఆహారసమస్య చర్చ

నవంబరు 2 వ తేదీ జరుగును

ఢిల్లీ, అక్టోబరు 28:—నవంబరు 2-వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ సమావేశమయినప్పుడు దేశంలోని ఆహారపరిస్థితులనుగూర్చినచర్చను ఉపక్రమించుచు ఆహారశాఖాపథ్యులను సర్ శ్రీవాస్తవగారు ఉపన్యసిస్తారు.

అసెంబ్లీసభలో కే. యస్. గుప్తాగారు యీక్రింది తీర్మానం ప్రతిపాదింపగోరుచుమందుగా తెలియజేశారు.

"కలరా, మన్యజ్వరం, పుండ్లు, గ్రహణి మొదలగు అంటువ్యాధులు దేశంలో వ్యాపించకుండా నిరోధించుటకు ఇండియా గవర్నమెంటు వారు తగిన సదుపాయములను చేయలేదు. కనుక యీ విషయమై జరూరుగా చర్చించవలసియున్నది.

ఈ అంటువ్యాధులన్నియు సమృద్ధిగా ఆహారధాన్యములను ప్రజలకు అభింపజేయకపోవుటవల్లనే దేశంలో వ్యాపిస్తున్నాయని గుప్తాగారు వాదించుచున్నారు.

1942-43 సంలో కంజాం, విశాఖపట్నం జిల్లాలలో తుపానులువచ్చి చాలా భీభత్సమయింది. జనులు తినుటకు అర్హము కాని బియ్యమును జనానికి సప్లయి చేస్తున్నారు.

ఇంకావరకు 25 అడ్జర్నమెంటు తీర్మానాలు ప్రతిపాదనానుమతికై పంపబడెను.

సెంట్రలు రైసుకమిటీ

ప్రభుత్వంవారి కొత్తసంస్థ

మిల్లులో టన్ను బియ్యంపై 6 అణాల పన్ను

ఢిల్లీ, అక్టోబరు 26 : ఇండియను సెంట్రలు రయిసు కమిటీ అను పేరను బియ్యం ఉత్పత్తి యెక్కువచేసి, విక్రయం యేర్పాటులు జాగుపరచుటకు, ఇండియను కౌటను కమిటీ పద్ధతులలోనే ఒక సంఘమును, దాని కొకసిబ్బంది ఏర్పాటు చేయుటకు ఒక చట్టమును ప్రభుత్వంవారు ఇండియాగజిటులో ప్రకటించిరి.

బియ్యంగూర్చి పరిశోధన, అభివృద్ధి శాస్త్రీయముక్తంగా స్థిరంగా జరుపుట అవసరంగావున ప్రత్తి, లక్క సంఘములవలెనే బియ్యం కమిటీ స్థాపించు టవసరమని తెలుపబడెను. ఇందు 51 మంది వివిధ తరగతుల ప్రతినిధులు సభ్యులుగ నుందురు

పవరుమిల్లులో దంపబడు ప్రతిటన్ను బియ్యమునకును 0-6-0 ఎక్సైజుపన్ను విధించబడును. వ్యవసాయపరిశోధన సంఘ ఉపాధ్యక్షుడు దీనికి అధ్యక్షుడుగ నుండును.

కొత్తదీవులు మిత్రసేనల కైవసం

లండన్, అక్టోబరు 28 : రోడ్డుపై అగ్నేయంగా పిస్కింపీదీవిని మిత్రసేనలు ఆక్రమించుకొనెను.

జాకికనీస్‌లో యిటీవలి ఏప్రియల్ దీయందు మిత్రసేనలు దిగాయి. మెలాన్ అను దీనిని బ్రిటిషు యుద్ధనావలు ముట్టడించెను. (రాయిటరు)

జపాన్ మంత్రివర్గంలో మార్పులు?

నౌకాయుద్ధ పరాజయ ఫలితం

అమెరికన్ వర్గాల అభిప్రాయాలు

న్యూయార్క్, అక్టోబరు 28 : ఫిలిప్పీన్ దీవుల సమీపంలో జరిగిన నౌకాయుద్ధంలో సంభవించిన ఘోరపరాజయం ఫలితంగా జపాను ప్రభుత్వంలో అతి ప్రధానమైన మార్పులు రావచ్చునని అమెరికనువర్గాలు భావిస్తున్నట్లు రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

జపాను ఆంతరంగిక పరిస్థితి సమగ్రంగా తెలిసిన అమెరికను నిపుణులు కొనోయి రాకుమారుడు తిరిగి కొత్త ప్రధాని కావచ్చునని అంటున్నారు. కొనోయి రాకుమారుడు త్రైరాజ్య ఒడంబడికకు ప్రతికూలుడు.

మంత్రివర్గ సలహామండలి

ప్రముఖ వ్యక్తులుగల మంత్రివర్గ సలహా మండలి నొకదాన్ని స్థాపించినట్లు జపాన్ రేడియో ప్రకటించింది. వీరందరూ ప్రముఖ రాజకీయవేత్తలు, ఇదివరలో కొనోయీ ప్రభుత్వంతో సంబంధంవున్నవారు. ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా ఈ కొత్త నియామకాలను చేయవలసివచ్చిందని జపాన్ రేడియో ప్రకటన తెలుపుతున్నది. ఈసభ్యులపేర్లు.

(1) హిరోటో అరిటా (ఇదివరలో విదేశాంగ మంత్రిగా పనిచేశాడు)

(2) అడ్మిరల్ నోబుయాసా సూట్సుగూ (కొనోయి ప్రభుత్వంలో దేశీయ శాఖామంత్రి)

(3) టోయోటారుయికీ (మాజీ ఆర్థిక మంత్రి, జపాన్ బ్యాంకు గవర్నర్) మొదలైనవారు.

వీరవిహారం

'న్యూయార్క్ టైమ్స్' పత్రిక యీరోజు యిలా వ్యాఖ్యానించింది :

చైనా సముద్రంవరకు పసిఫిక్ మహాసముద్రంపై అమెరికన్ నౌకాబలం వీరవిహారం చేస్తున్నది. ఈ నౌకలు జపాను రాజధాని టోకియో జాపులకు సైతం చేరగలిగినవి.

సాయంకాలపు పత్రికలలో వాషింగ్టన్‌నుంచి వచ్చిన వార్తలు ఇలా ప్రకటితమైనవి : "జపాను రేడియోప్రకటనలను యెప్పుడు వచ్చిన వాటిని అప్పుడు గంట గంటకూ వాషింగ్టనులో పరిశీలిస్తున్నారు. జపానులో రాజకీయ అశాంతిగాని, ఆర్థిక అశాంతిగాని ఏర్పడిందేమో తెలుసుకోవడమే ఈ పరిశీలనలోని ఆంతర్యం. జపానులో ఇప్పటికే కొత్తకొత్త సంఘటనలు ఏర్పడినట్లు వార్తలు వస్తునేవున్నవి. జపాన్ ప్రివీ కౌన్సిలు సమావేశం, మంత్రివర్గ సలహా మండలి ఉత్పత్తిసంఘాలు, ఆదరా చాదరా సమావేశమైనవి. ఆహార పదార్థాలలేమనింగు విషయంలో ప్రజలు ఎంతో అసంతృప్తి చెందివున్నారు."

జర్మను వైమానికులకు 'పిల్లికళ్లు'

స్టాకుహోం: అక్టోబరు 28 : పిల్లులకువలె రాత్రిపూట చీకట్లో చూపు కన్పించేటందుకు జర్మను శాస్త్రవేత్తలొకమందును కనిపెట్టియున్నారని స్వీడెనులోని స్టాకుహోంనగరంలో ఆఫ్టెను ట్లాడెట్ అనే పత్రికకు బర్లినునుంచి వార్త తెలిసినదని ప్రకటించినది. ఈ మందును కండ్లలోనికి ఇంజెక్షనుచేసిన యెడల చీకటిలో చాలా స్పష్టంగా చూడగలరు. మూడింతలుగా దృష్టిసామర్థ్యం ఎక్కువవుతుంది. రాత్రిపూట విమానం నడిపించేవానికి యీమందు కండ్లలో ఇంజక్షను చేస్తే మామూలుగా ఎంతదూరం చూడగల్గునో దానికి మూడింతలు ఎక్కువ దూరంవరకు ఆవైమానికునకు చీకట్లో చూపుకన్పించును. దూరంగా ఉన్న శత్రువిమానమును చాలాదూరంలో ఉండగానే చీకట్లో గుర్తింపగలడు. ఈ మందుకు "పిల్లికళ్లు" ద్రావకం అని నామకరణం చేసారు. ఈ ఔషధాన్ని జర్మనులు విరివిగా తయారుచేస్తున్నారు. యుద్ధరంగానికి పోయే జర్మనువైమానికుల కందరికీ కళ్లల్లో యీమందు యింజక్షను చేస్తారు.

'ఇండియాకు లిన్‌లిత్‌గోను పంపడం మన దురదృష్టం'

'డెయిలీహెరాల్డ్'లో మాజీ వైస్రాయి భావవిమర్శ

లండను, అక్టోబరు 28: మైకేల్ ఫుట్టుగారు ఈరోజు 'డెయిలీహెరాల్డు' పత్రికలో లిన్లిత్గో ప్రభువుగురించి ఒకవ్యాసం వ్యాసమే వ్రాశారు. ప్రభువర్యులను ఆయన 'స్వాతంత్ర్యప్రేమికుడు' అంటూ వర్ణించాడు. సోషలిస్టుపార్టీవారి అసంతృప్తి వారంతో ఉదారచిత్తులైన ప్రభువుగారు రేగిపోయారని ఆయన చెప్పాడు.

ఆ వ్యాస విశేషాలు ఇంకా యిలావున్నవి : మామూలు న్యాయశాసనాలకు ఉల్లంఘనంగా వైస్రాయిగారి నిరంకుశ ఆర్డినెన్సుల ననుసరించి ఇప్పుడు భారతదేశమందలి చెరసాలల్లో బంధితులై యున్న వేలకువేలరాజకీయఖైదీలలో జవహర్‌లాలు నెహ్రూ అనే నామధేయం గల ఒక స్వాతంత్ర్యతాలూకు పాతన్నేహితుడున్నాడు. ఖంబేజం తాలూకు చిరకాల శత్రువున్నూ ఉన్నాడు. నెహ్రూగారే గనక విశ్వాసఘాతుకుడూ, ద్రోహి అయినట్లయితే మరి 'ద్రోహి' అనే పదం 'స్వాతంత్ర్యం' అనే పదంలాగానే దాని అర్థం అది పూర్తిగా కోలుపోయిందన్న మాటే. వైస్రాయిగారి ఆర్డినెన్సులూ, ఆయన చెప్పే అరమరాభ్యంతరాలూ, ఆయన జారీచేసే చండశాసనాలూ, ఆయనగారి కత్తిరింపులూ కమామిషులూ, శోచనీయమైన ఆయన తుత్తర్కాలూ, చూపులకు న్యాయంగానే కనిపించే ఆయన వాటనలూ, కామన్స్ సభలో ఇచ్చబడుతున్న సమాధానాలూ అన్నీ కలగలుపుగా జతకూడినా సరే నెహ్రూగారు స్వతంత్రభారతదేశానికి సిద్ధశత్రువు అనేమాయన్ను మూచేత పనేమి? చెప్పుచలేవు. అయితేమరి, ఆయన బడిఖానాద్వారబంధాలలో పల ఎందుకున్నాడయ్యా అంటే? నెహ్రూతాను నిండితమ దేశాన్ని తాము పాలించుకోవడానికి ఆయన తోడ్పడగోరుతున్నాడు గనకా, ఆ ఆశయాన్ని సాధించే సద్ధతిని గురించి ఆయనసన్న భావాలు తూచాలు తప్పకుండా స్కాట్లాండు భూభాగము దురువారి సరుపట్ట నిమ్మల్లమ చట్ట ప్రవచనాలకు అనుగుణంగా లేవు గనకా, నిస్సంశయంగా ప్రభువుగారు కృపాతరంగితాంతఃకరణ కటాక్షవీక్షణాలు యెత్తసాన పెట్టినాకూడా పరాయిపరిపాలనకు ఆయన సమ్మతి చదంలేదు గనకా, మేకు వైద్యగల ఖంగెలూ, పారతంత్ర్యమంటే అసహ్యించుకునే నిర్భర స్వాతంత్ర్య స్వేచ్ఛాభావాలూ ఆయనకున్నవి. గనకనే ఆయన బడిఖానా ద్వారబంధాలలోపల వున్నాడు మార్క్సిస్టు మతికలో మట్టుకు తప్ప ఈ పైన చెప్పిన నేరాలు యెత్తుగడ్డలు కాకపోయినా భారతదేశానికి లిన్‌లిత్గోను పంపడం నిజంగా ఒక పెద్ద దురదృష్టమే. ఏమయితే నేమి ఆ అధ్యాయం, అబ్బా!, ముగిసిపోయింది కాగా, కనీసం నెహ్రూగారు విడుదలై వచ్చేవరకైనా స్వాతంత్ర్యాన్ని కుంటి ఖాయగులైన లిన్‌లిత్గోను ఖైదుగల్లాలో పడేశి ధర్మపన్నాలు మాట్లాడుతూ కూర్చుంటే మనం బాగావుంటుంది"

కాక్సుబజారుపై బాంబులు

ఢిల్లీ, అక్టోబరు 29:—ప్రభుత్వప్రకటన యిట్లు గలదు:—28-వ తేదీ సాయంకాలం శత్రువిమానాలు కాక్సుబజారుపై కొన్ని బాంబులు వేసినవి.

కొద్దిగనష్టం కలిగినదనియు, ప్రాణహాని లేదనియు తొలివార్తలు తెల్పుచున్నవి. (అ. ప్రె.)

బియ్యం పంపకంలో విచక్షణ కూడదు

విశాఖలో క్షామపరిస్థితి గూర్చి రంగాగారి అభిప్రాయం

వార్ధా, అక్టోబరు 28: ఇటీవలనే చెరసాలనుండి విడుదలచేయబడిన రయితువారీ యుద్ధకాలపు శ్రీ ఎన్. జి. రంగా ఎమ్ ఎల్. ఏ, (కే ద్ర) గారు విశాఖపట్నంజిల్లాయందలి క్షామపీడిత ప్రాంతములలో పర్యటనము గావించినేటిసాయంకాలమిచ్చటికివచ్చిరి. రేపు వారు గాంధిమహాత్ముని దర్శనార్థం సేవాగ్రామానికి వెళ్లుదురు

యునైటెడ్ ప్రెస్ వారు కలిసినప్పుడు వారీక్రిందివిధముగా చెప్పిరి.

మద్రాసురాజధానియందలి శిల్పాన్నిటికంటె విశాఖపట్నంజిల్లా పెద్దది. ఆజిల్లా జనాభా 40 లక్షలు. ఇట్టి జిల్లాయందలి చాలభాగములలో పంటలు సమృద్ధిగనుటచే ఆహారకొరత, నిరుద్యోగము యేర్పడియున్నది. ప్రజల సహాయార్థము ప్రభుత్వమువారు గైకొన్న చర్యలవల్ల పట్టణప్రజలకు స్థితి కొంతతగ్గినది గ్రామస్థులకు మాత్రము ప్రభుత్వమువారు యెట్టి సహాయము చేయలేదు. పట్టణప్రజలకు రోజుకు ఒక్కొక్కనికి 40 తులముల బియ్యం రేషనుయిచ్చుచుండగా గ్రామప్రజలకు 20 తులములు మాత్రమే యిచ్చుచున్నారు. ప్రజలతీరకు యెంతమాత్రము చాలని ఈ కొద్దిరేషనుచొప్పున 1943 సంలో గతవారమున సగము గావింపబడినది. పట్టణములయందలి పాటకజనమునకు రోజుకు 50 తులముల బియ్యమును, గ్రామములయందలి పాటకజనమునకు 60 తులముల అవసరమని అంచనా వేయబడినది. ఇటి సందర్భమున పది తులముల బియ్యముతో కాలక్షేపము చేయవలసిన గ్రామప్రజలు ఎంత ఆకలిబాధకు లోనగుచున్నారో సులభముగా గ్రహింపవచ్చును. 'పి' తరగతి ఖైదీలకిచ్చు ప్రాతిపదిక రేషనుకూడ పట్టణప్రజల రేషనుకంటె యెక్కువగా నున్నది. కనుక విశాఖపట్టణం జిల్లా గ్రామసీమలలో దుర్భర దుస్థితి, ఆందోళనము ప్రబలుటలో ఆశ్చర్య మేమియు లేదు వెంటనే ప్రభుత్వమువారు జిల్లాకు తగినంత ధాన్యము పంపవలెను. పంపకము విషయమున పట్టణప్రజలకును గ్రామప్రజలకును చూపుచున్న విచక్షణను రద్దుచేయవలెను. ఇట్లు చేయనియెడల ఈ సముద్రతీర ప్రాంతజిల్లా అంతటిలోను అచిరకాలములో 1943 సంలోవలె బెంగాలు క్షామమువంటి క్షామము రాకతప్పదు.

"జపానుతో రాజీ పనికిరాదు"

జోసెఫ్ గ్రూ హెచ్చరిక

వాషింగ్టన్, అక్టోబరు 28 : అమెరికాలోని దూరప్రాచ్య వ్యవహారాల కార్యాలయ డైరెక్టర్ జోసెఫ్ గ్రూ అమెరికన్ నౌకాదినోత్సవ సందర్భంలో శనివారం నాడు ప్రసంగిస్తూ జపాన్ పేదరికంగా లొంగిపోవడం అత్యావశ్యకమనీ, అమెకనులు రాజీకాంక్షతిని యెన్నటికీ చేసుకోరాదనీ హెచ్చరిక చేశాడు.

ఒకప్పుడు జపానులో అమెరికన్ రాయబారిగా పనిచేసిన జోసెఫ్ ఇలా ప్రసంగించాడు: "మనలను వ్యామోహపరిచేశాంతిసూచనను జపాన్ ఏ సమయంలోనైనా చేయవచ్చు. ఆక్రమిత భూభాగాలన్నిటినుంచీ తమసేనలను ఉపసంహరించి ఆభాగాలకు యుద్ధానికిపూర్వం వున్న హోదాను ఇవ్వబూనుకోవచ్చు.

జపాన్ నడిగడ్డపై ఇక ముట్టడి జరపం అని మనం హామీ ఇచ్చేపక్షంలో జపాన్ ఇందుకు ఒప్పుకోవచ్చు. మంచూరియాను సైతం వదులుకోవడానికి అంగీకరించినా అంగీకరించవచ్చు. అట్టి పరిస్థితి ఏర్పడినట్లయితే అమెరికా కఠినపరీక్షకు గురికావలసివుంటుంది. జపానుతో ఈవిధంగా మనం రాజీ శాంతిపద్ధతికి ఒప్పుకుంటే తిరిగి యుద్ధం తప్పదన్నమాట. తమ నడిగడ్డపై దండయాత్ర జరగకుండా చేసుకోడానికి జపానువారికి గత్యంతరం ఒకటే : దేవరతుగా లొంగిపోవడమే."

ఆల్బేనియప్రభుత్వపు రాజీనామా

లండన్, అక్టోబరు 28 : ఆల్బేనియాలో జర్మనుల కీలుబొమ్మ ప్రభుత్వం ఆదేశంలోను వెలుపలను తమ ప్రభుత్వానికి ఉపద్రవం హెచ్చిందనే కారణమున రాజీనామా నిచ్చెను.

పి. యస్. జి. పంపులు


వివిధ రకముల పనులకు అనుకూలించు శ్రేష్ఠమైన పంపులు, వేలకొలది "పి. యస్. జి." పంపులు వాడుకలో ఉన్నవి.
వివరములకు వ్రాయుడు :—పి. యస్. జి. అండ్ సన్సు
చారిటి ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్, కోయంబత్తూరు.

ధారావాహినిగా మిత్రసేనలు

లేటీదీవిలో దిగుతున్నవని జపాన్ ప్రకటన

అమెరికన్‌సేనలకు అదనపు టాంకుల సహాయం

న్యూయార్కు, అక్టోబరు 28 : ఫిలిప్పీన్ దీవులలో జపాన్‌సేనల పరిస్థితి ప్రమాదభరితంగా పరిణమించిందనీ, అమెరికన్‌సేనలకు అతివేగంగా అదనపు సహాయం ధారావాహినిగా వచ్చి చేరడమే ఇందుకు కారణమనీ టోకియో రేడియో ప్రకటించినవార్త ఇక్కడ వినవచ్చింది. పసిఫిక్ యుద్ధ భవిష్యత్తును త్వరలో తేల్చి వేయాలనే స్థిర సంకల్పంతో అమెరికన్‌లు తమ సర్వ బలసంపదను ఈ రంగంలో ప్రయోగిస్తున్నారనీ, మిత్రసేనల వ్యూహాన్ని నిష్పక్షపాతముగా చూసి పూడుకోడానికి వీల్లేదనీ, యుద్ధ గమనం మొత్తం మీద ఆశా జనకంగా లేదని కూడా టోకియో రేడియో ప్రకటించింది.

అదనపు టాంకులు

లేటీదీవి ఉత్తరదిశన టాక్లోబాన్‌కు ఉత్తరంగా మరికొన్ని అమెరికన్ టాంకులు దిగినవని ఈప్రకటన తెలియజేస్తున్నది.

టాక్లోబాన్ (లేటీదీవి రాజధాని) కు ఆవలగా మరొక 20 లేక 30 నౌకలు కనిపించినవని జపాన్ యుద్ధరంగంనుంచి వచ్చిన ఒక వార్తను జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

డులాగ్‌కు పశ్చిమంగా భీకరయుద్ధం సాగుతున్నదనీ, ఈప్రాంతంలో ఇప్పటివరకు రెండు మిత్రసైనికదళాలు దిగినవనీ కూడా ఇదే ప్రకటన తెలుపుతున్నది.

ఫిలిప్పీన్స్‌కు తూర్పుగా అమెరికన్ నౌకాదళం మరొక ముట్టడికి సంసిద్ధమవుతున్నదని టోకియో రేడియో ప్రకటన.

మహాత్ముని ఉపవాస దీక్షా సంకల్పము

బొంబాయి కాంగ్రెస్‌వాదుల సభలో విచారణ

బొంబాయి, అక్టోబరు 28 : మహాత్ముడు సంకల్పించుచున్న ఉపవాసదీక్ష విషయమై వారి భావములను తెలుపు వ్రాత ప్రతియొకటి బొంబాయి కాంగ్రెస్‌వాదుల సభానిర్వాహకుల కందచేయబడెననియు, నేటి సభలో అది చర్చింపబడెననియు యునైటెడ్ ప్రెస్‌వారికి తెలియుచున్నది. సదరు వ్రాతప్రతియందలి భావములను గూర్చి చాలమంది తమ అభిప్రాయములను వెలిబుచ్చిరని తెలియుచున్నది.

జర్మనుల పలాయనం

లండన్, అక్టోబరు 28: నైరుతి హాలెండులో జర్మన్ రక్షణశ్రేణి సర్వం ఛిన్నాభిన్నమై పోయిందని కెనడియన్ ప్రథమ సైన్యంతో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. 40 వేల మంది జర్మనులు విధిలేక దిగువ రైన్‌నది ప్రాంతానికి తిరోగమనం సాగిస్తున్నారని ఈ విలేఖరే తెలియజేస్తున్నాడు 15-వ దళానికి చెందిన జర్మనులు యుద్ధరంగంలో ప్రతిచోటనుంచీ పలాయనం సాగిస్తున్నారు. మోర్డిజెల్ నదివున్న బైన్‌వజమున తన పైకి వీరు తిరోగమిస్తుండవచ్చు.

టిల్బర్గులో జర్మన్ పురుషులేకుండా చేసిన బ్రిటిష్ సేనలు ఉత్తరదిశగా పురోగమించి బూస్ ఆఫ్ వాండ్ ప్రాంతాన్ని చేరినవి. హెర్టోజెన్ బాష్‌ను ఆక్రమించిన మిత్రసేనలుకూడా ఇక్కడికి చేరింది. హెర్టోజెన్ బాష్‌కు, టిల్బర్గుకు మధ్యవున్న రస్తా రైలుమార్గం పూర్తిగా మిత్రవశమైనవి.

పశ్చిమ హాలెండులో జర్మనీ సైనికుడన్నమాట లేకుండా మిత్రసేనలు చేస్తున్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. బెల్జియంలో ఇప్పటికి 225 చదరపు మైళ్ల పేరమాత్రం జర్మనుల' ఆధీనంలో వున్నది. మిత్రసేనలు మరుపటిదెబ్బ ఎక్కడ తీయబోతున్నారో జర్మనులు ఊహించలేకపోతున్నారు.

స్పెయిను సరిహద్దులో

మాడ్రిడ్, అక్టోబరు: 28—

స్పెయిను సరిహద్దులో సంఘర్షణలను అణచి శాంతిని స్థాపించుటకై కఠినచర్యలు తీసుకొనేటందుకై ఫ్రెంచిసైనిక, సివిల్ అధికారులు లాస్ అర్కోస్‌లో స్పెయినుఅధికారులతో ఆలోచించి నిశ్చయించినట్లు ప్రకటించారు.

ఆరాన్‌లోయలో స్పెయిన్ప్రభుత్వ సైనికులకు, స్వతంత్రప్రేమ్ సేనలకు రెండుదళముల మంచులో పోరాటంజరిగిందని తెలుపబడుచున్నది. సుమారు 460 స్వతంత్రసైనికులు ఖయిదీలయిరి. ప్రభుత్వసేనలకు సహాయంగా అదనపుబలాలు పంపబడుచున్నవి. (రాయిటరు)

హోమ్యో పతిక్
గ్లాబ్యూల్సు
భారతహోమ్యోఫార్మశీ
పోస్టుబాక్సు-88. లక్నోశీ

ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
Dr. E. Ramagopala Rao,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ధనియాల సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ సాపులకు 1944 డిసెంబరు మొదలు 1945 జనవరి ఫిబ్రవరి వరకు మూడు నెలలు ధనియాలు సప్లయి చేయుటకు దిగువ సంతకము చేసినవారిచే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. కావలసిన మొత్తము ధనియాలు సుమారు 4500 యింపీరియల్ మణుగులు పదమూడు మొత్తము పైన తెలిపిన మూడు మాసములలో మాసము 1-కి 1500 యింపీరియల్ మణుగులు వంతున సమానముగా సప్లయి చేయవలెను.

3. గుంటూరు సివిల్ డిస్ట్రిక్టు నుండి మాత్రమే ధనియాలు సప్లయి చేయబడి దిగువ తెలిపిన విధముగా నుండవలెను.

(a) అవి యీసంవత్సరము పంటవి కావలెను. మంచి వాసన కలిగి వుండవలెను. వాటిలో పుల్లలు, కలితీలు, రాళ్లు వగైరాలు వుండగూడదు. ధనియాలుకంటె యితరసరుకు తూకములో ½% కంటె యెక్కువ వుండగూడదు.

(b) అవి బాగా ఎండబెట్టవలెను. వాటిని తరువాత మట్టుమధ్యాహ్నపు లెండలో 4 గంటలు యెండబెట్టినపుడు తూకములో యేమాత్రం తగ్గకూడదు.

(c) పుచ్చిపోయినవిగాని చెడిపోయినవిగాని వుండగూడదు. అట్టి నాణ్యధాన్యము తూకములో ½% కంటె యెక్కువ వుండగూడదు.

(d) మొత్తగాను, ముక్కిగాను, బూజు పట్టినవిగాను వుండగూడదు.

(e) గింజ నిండుగా వుండవలెను. త్రొక్కిదనము కలిగిన రంగులో వుండవలెను. పగిలినగింజలు తూకములో 2% కంటె ఎక్కువ వుండగూడదు.

(f) ఒక మద్రాసుపడికి తూకము 1 పౌ॥ 6 ఔ॥లు.

4. రైల్వే స్టాపు డిపో (రాయపురం, బెజవాడ, బళ్లారి)కు ఉచితముగా డెలివరీ చేయునటు ఒక్కొక్క నికరం యింపీరియల్ మణుగునకు, అమ్మకము పన్ను, గోనెల ఖరీదు చేర్చి, మూడు నెలలకున్ను, ఒకేరేటు తెలియుపరచవలెను.

5. సప్లయిచేయబడు ధనియాల మచ్చు 1 పౌ॥ నకు తక్కువకాకుండ, టెండరు ముగింపు తేదీకి ముందుగా దిగువ సంతకము చేసినవారికి చేరునట్లు పంపుకొనవలెను. 1944 నవంబరు 8 తేదీన పగలు 12 గం॥ లకు టెండరు ముగింపబడును.

6. మద్రాసు, పార్కుటౌను, ఎం.అండ్ ఎస్. ఎం. రైల్వే మేనేజర్ అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/-లు చెల్లించి టెండరు చలానా రశీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

7. గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకు గాను రు 1000/-లు సెక్యూరిటీ డిపాజిటు కట్టవలెను. దీనికి వడ్డీలేదు.

8. తక్కువ టెండరునుగాని మరియే టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిగువ సంతకము చేసినవారికి లేదు. అవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగమే యిచ్చుటకు రైల్వేవారికి అధికారము కలదు.

Park Town, Madras. 26—10—44. | FOOD CONTROLLER, M. & S. M. Railway.

వేలము నోటీసు

ఫారెస్టు డిపార్టుమెంటు-బస్తర్ స్టేటు

బస్తర్ స్టేటు దక్షిణ భాగములోని కూపుకు, చెట్లు, డిపార్టుమెంటు ద్వారా పనిచేయించబడిన కలపయున్ను 20—11—44 తేదీన బస్తర్ స్టేటులోని కంటగ్రామములో పగలు ఒంటిఘంటకు ఏలం వేయబడును. ఈ విషయమై వివరములు కావలసియున్నచో క్రింది అడ్రసువారికి వ్రాసిన తెలియగలవు.

చీఫ్ ఫారెస్టు ఆఫీసరు,
బస్తర్ స్టేటు (పోస్టు జగ్దల్‌పూర్)

FREE
CALENDAR 1945
With illustrated catalogue of Imperial New Gold and its ornaments is given away absolutely FREE. A sample set comprising of 4 pairs Bangles, 1 pair Ear ring, 1 locket and 2 finger ring is also offered to interested persons who apply before the concession is withdrawn.
IMPERIAL COMMERCIAL CO., Jullundur City.
10 (2-56)

ఉన్నతజీవితప్రమాణసాధన

సహకారోద్యమం గూర్చి సర్ కృష్ణమాచారి ప్రసంగం

మద్రాస్‌రాష్ట్ర సహకారసభ 25 వ సమావేశం

మద్రాస్, అక్టోబరు 29:—సర్ వి. టి. కృష్ణమాచారిగారి అధ్యక్షతను నిన్న మధ్యాహ్నము మచ్చిలీపట్టణ కళాశాలభవనమున 25-వ సహకార మహాసభ సమావేశమయ్యెను. ఆంధ్ర, కర్ణాటక, కేరళ, తమిళరాష్ట్రములనుండి చాలామంది ప్రతినిధులు వచ్చిరి. శ్రీ నిక్కిన వెంకటకృష్ణంగారు స్వాగతోపన్యాసమును తెలిపిరి. నిన్ననే చెన్నరాష్ట్రమున వుద్యోగము విరమించుకొని బెంగాలుకు ప్రత్యేక వుద్యోగంపై వైతెల్కుచున్న అధ్వయిజరు హుడ్‌గారు సభను ప్రారంభించిరి.

సహకారోద్యమ విరామములు శ్రీ వేమవరపు రామదాసుపంతులుగారి మృతివల్ల ధారత శోకమున, ముఖ్యముగ చెన్నరాష్ట్రమున సహకారోద్యమమునకు ఎంతో నష్టము వాటిల్లినదని సభవారు పరితపించుచు సంతాపతీర్మానమును ఆమోదించిరి. రామదాసుగారి మరణమువల్ల దేశము బహు దేశభక్తుని, వ్యవసాయపరిజ్ఞానిని, అత్యుత్తమ మిత్రమును కోల్పోయినదనీ, సహకారోద్యమము మరికొద్దిమంది జారిపోయినదనీ సభవారు పరితపించిరి.

సర్ శ్రీ వి.టి.రాజన్‌గారు పతాకోత్సవము జరుపుచు వ్యవసాయ సంపదను సహకారభాగ్యముతో నభివృద్ధి చేసుకొనవలెననిరి. దేశమున పలు రాజకీయపక్షములు వుత్పన్నమగుటవల్ల దేశాభ్యుదయము కుంటుపడుచున్నదనిరి.

ప్రారంభోపన్యాసం

సర్ హెచ్. ఎం. హుడ్‌గారు సమావేశమును ప్రారంభించుచు ఇటులు చెప్పిరి: సహకారభావమును ప్రజలలో విరివిగ వ్యాపించుటకు అనధికారులు, అధికారులు సహకారముతో చేసినకృషిల్లనే యీ రాష్ట్రమున ఈ యుద్యమ మింత జయప్రదముగ కొనసాగినది. తనదికానిడబ్బు బంగారికి విచ్చలవిడిగ పంచిపెట్టుదమను దౌర్బల్యవంతులు వుండుటమే యీ ఉద్యమానికి ప్రమాదము. ఇచ్చకు యిచ్చుటి బ్యాంకులలో చాలమంది వ్యవహారజ్ఞానము తెలిసిన పెద్దలు వుండుట మనభాగ్య మనవచ్చును. వీరు ప్రజలకత్యవసరములకనిపెట్టుటయేగాక దూరదృష్టిగూడా గలిగి తామిచ్చినడబ్బు బ్యాంకు అవసరములతీర్చుటకు గూడా సకాలములో మట్టునట్లు చూడగలరు. ఈసహకారోద్యమముతో నాసంబంధము 21 ఏండ్లనుండి వచ్చుచున్నది

భూమి తనఖాబ్యాంకులు వచ్చుటతో సెంట్రల్ బ్యాంకులకు దీన్నవాయిదా ఋణములిచ్చు వ్యాపారము చాలావరకు తగ్గినది ఈవిషయమై చాలా రగడ జరిగినది. ఇకను అది ముగిసినదనుకొనను. దీనికి కారణము స్వవహారపద్ధతిని కూల్చు దౌర్బల్యభావములే. భూమి తనఖాబ్యాంకులు రైతు సహాయమున కేర్పడినవి. బ్యాంకులకు దెబ్బతగలకుండ సాధ్యమైనంత తక్కువ వడ్డీ రేటుకు ఋణము లిస్తవలెను. ఇప్పుడు బ్యాంకు లిచ్చు వడ్డీ రేటుపై ½% హెచ్చు వుండవలెనని ప్రభుత్వము పట్టుపట్టిరి. ఇందుకు తగిన రిజర్వు పెంచుకొని సహకారసంఘము దాని కాళ్లపై అది నిలబడవలెననియే దీని సంకల్పము. సాహసచర్యలకు పోయి గ్రామములలోని సహకార సంఘముల నిర్లక్ష్యము చేయరాదు. గ్రామ సంఘములేవ్యవసాయమునకు పట్టుకొమ్మలు.

గ్రామములలో ప్రజల అవసరము లన్నియు తీర్చుటకు బహుళప్రయోజన సహకారసంఘముల నెలకొల్పవలెనను ఆందోళన చెలరేగినది. ఉద్దేశ్యము మహదుద్దేశ్యమే. కాని నా అనుభవములో యిది పనికట్టకోచినది. గ్రామపరిపతి సంఘము ఒక బ్యాంకు అట్టి దానిని ఒక అనుభవము లేని గౌరవ కార్యదర్శి చేతులలో వదలి ఇష్టమువచ్చినట్లు వ్యాపారయత్నములలో దిగుట సమంజసమగునా? ఏక ప్రయోజన సహకారసంఘమే వాంఛనీయము. 'డేనిష్ పద్ధతి మన కనుసరణీయ మనుకొందురు'. యుద్ధమువల్ల ఈ పుస్తకము విరివిగ వ్యాప్తి చెందు అవకాశము మెండుగ లభించినది. ఎన్నో స్టోర్సు స్థాపింపబడినవి. ఈ గణనములు కడచిన మీదట గూడా ఇవి పొదుపమైన ఆర్థిక స్థితి గలిగి పనిచెయ్యగలవని ఆశించుచున్నాను.

సర్ వి. టి. కృష్ణమాచారిగారి అధ్యక్షోపన్యాసం

మహాసభకు అధ్యక్షత వహించిన సర్ వి. టి. కృష్ణమాచారిగారు, కే. పి. ఐ. ఇ. తమ అధ్యక్షోపన్యాసమునందు యీక్రింది విషయములను చెప్పిరి.

భారతదేశములోని ప్రజల ఆదాయము ఇతర దేశాలలోని ప్రజల ఆదాయంకంటె చాలా హీనముగా ఉంది. భారతదేశాన్ని బాధించుచున్న ముఖ్యసమస్య యిది. ఇటీవల నేను డా॥ జోసెఫ్ స్టీమ్ గోడెజ్ గారి ఉపన్యాసము నొకటి చదువుచుంటిని. "జనకబలియున్న దేశాలకొరకై అంతర్జాతీయాభివృద్ధి" అను విషయమై వారు ఉపన్యసించారు. ఆ ఉపన్యాసంలో యీ క్రింది విషయములు వివరించారు అమెరికా, ఇంగ్లండు, ఫ్రాన్స, జర్మనీ దేశములలోని మొత్తం జనాభా ప్రపంచంలోని యావత్తు జనాభాలో నూటికి 18 మంది మాత్రమే అమరుయున్నది. ఈ నాలుగు దేశాలవారు కలిసి ప్రపంచంలోని వస్తుసంపదలో సరాసరి అనుభవిస్తున్నారు ప్రపంచంలోని ముత్తం ద్రవ్యదానములో మూడింట రెండువంతులు ప్రపంచంలోని సగాన్నోవంతు జనాభాకు భుక్త మవుతోంది

ప్రపంచంలో పంచబడియున్న దేశాలు కొన్ని ఉన్నాయి. ఆ దేశాలన్నింటిలో కలిసి యావత్తు మానవకోటిలోని నూటికి 80 వంతు లేదా 90 వంతు నివసిస్తున్నారు. ఈ పైకబడిన దేశాలలో దూరప్రాచ్యాలలో ముందుగా ముఖ్యంగా చెప్పదగినవి (1) ఇండియా (2) చైనా దేశాలు.

భారతదేశ ప్రజాజీవితమును, బాగు చేయవలెనంటే, గ్రామాలలోనే భారతీయ జనసామాన్యం అత్యధికంగా నివసించుచున్నది కనుక గ్రామవాసుల జీవితమునే ముఖ్యంగా బాగుచెయ్యాలి. గ్రామవాసులను వృద్ధిలోకి తేవలెనంటే, సహకారసంఘములు గ్రామాలలో వృద్ధిపొందాలి గ్రామవాసుల జీవితావసరములు పరస్పరాశ్రితములుగా ఉన్నాయి. ప్రజారోగ్యం, విద్యాభివృద్ధి, వ్యవసాయం, సహకారపరపతి ఇవన్నీ పరస్పరాశ్రితములై పనిచెయ్యాలి ఏ వ్యవహారశాఖయైనను ప్రత్యేకంగా ఏకో ఒక్క ప్రయోజనానికి పనిచేస్తే చాలదు. గ్రామవాసులకు సంబంధించిన జీవితావసరముల కన్నింటికి సహకారోద్యమం ఉపకరించాలి.

దేశములోని సహకారోద్యమము ద్వారా వ్యవసాయం వృద్ధికావలెను. భారతదేశ వ్యవసాయాభివృద్ధియే భారతదేశార్థికాభివృద్ధి వ్యవసాయమే ప్రధాన జీవనోపాధిగా ఉన్న దేశాలలో ప్రజల అభ్యుదయాభివృద్ధికి సహకారసంఘ మొక్కటే సాధనోపాయము. ఈ దేశంలో సహకారసంఘములను అభివృద్ధి చేయకపోవుటవల్లనే, యీ దేశంలో వ్యవసాయం వృద్ధికావడం లేదు. వ్యవసాయశాస్త్రవేత్తలు చెప్తున్నారు. కొత్త సాధనపద్ధతులను కనిపెట్టుచున్నారు. కాని యీ నూతన సాధనసంపత్తిని వినియోగించుకొనే అవకాశం ప్రజలకు లభించుటలేదు. సహకారోద్యమం కొనసాగక భగ్నమైతే భారతదేశపు గ్రామజీవితం ఇక వృద్ధిలోకి రాదు.

వ్యవసాయ పరిశోధనలకై ఇంపీరియల్ వ్యవసాయ పరిశోధకమండలి ఏర్పాటు చేయబడియున్నది. అదేవిధంగా సహకారోద్యమానికి కూడా సహకారోద్యమ ఇంపీరియలు కవున్సిలు నొకదానిని ఏర్పాటు చెయ్యాలి. ఇంపీరియలు వ్యవసాయ పరిశోధన మండలియున్నూ, ఇంపీరియల్ సహకార మండలియున్నూ కలిసి పనిచెయ్యాలి. ఈ ఇంపీరియల్ సహకార మండలిలో వివిధరాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ స్వదేశసంస్థాన ప్రభుత్వాలు చేరి కృషిచెయ్యాలి. ఈ కేంద్ర సహకారమండలి సహకారోద్యమసేవకులను తర్ఫీదుచెయ్యాలి. వ్యవసాయదారులకు ఋణసౌకర్యము విధానములలో పరిశోధనలు చెయ్యాలి. రాష్ట్రీయప్రభుత్వాలకు సలహాలు యిస్తూ ఉండాలి. ఇంపీరియల్ వ్యవసాయ పరిశోధన మండలితో కలిసి సాలుకు రెండు పర్యాయములైనను ఇంపీరియల్ సహకార మండలికూడా సమావేశమై సమాలోచన చేస్తూ ఉండాలి గ్రామవాసులకు నూతన వ్యవసాయ సాధన విధానములను అభివృద్ధి చేస్తున్నారా లేదా అనే విషయమైఆలోచించాలి. గ్రామవ్యవహారాలకు సంబంధించిన ఇతర డిపార్టుమెంట్ల ఆఫీసర్లందరూ సమావేశమవుతూ ఉండాలి. అభివృద్ధి శాఖామంత్రి ద్వారా, వివిధ వ్యవహారశాఖలన్నియు సమన్వయమై సంపుటీకరింపబడుతూ ఉండాలి.

ప్రతిజిల్లాకు వివిధ వ్యవహారశాఖల సమన్వయాధికార మండలి వుండాలి.

వ్యవసాయదారులతో ప్రత్యక్ష సంబంధం కలిగి వ్యవహరించే సహకారసంఘములు ప్రతిగ్రామంలోనూ ఉండాలి 20 లేక 30 గ్రామాలు సహకారసంఘాలు ఒక కూటంగా ఏర్పడాలి. ఈ కూటమునకు అవసరమైన ఆర్థికల్పరలు ఇన్‌స్పెక్టరు ఒకడు ఉండాలి. అతడు సహకార పద్ధతులలో శిక్షణ పొందినవాడై యుండాలి. అతడు గ్రామ సహకార సంఘాలతో సంబంధం కలిగి పనిచేస్తు ఉండాలి

ఇంతవరకు నేను గ్రామాల అభివృద్ధి కొరకైన సహకార సంఘములనుగూర్చి మనవిచేశాను. పట్టణాలలోని వృత్తికారి పని వాండ్లకుకూడా సహకార సంఘాలు కావాలి. ఉద్యోగుల సహకార సంఘాలు కావాలి వీటన్నింటికి యుద్ధానంతరం అభివృద్ధి ప్రణాళికలను తయారు చెయ్యాలి.

యుద్ధానంతరము ఫ్యాక్టరీలను పరిశ్రమలను వృద్ధిచేయవలెనని సంకల్పించి అనేక ఆర్థిక ప్రణాళికలను తయారుచేస్తున్నారు.

గ్రామాలలో సహకారసంఘములను వృద్ధిచేయుటకు పంచవర్ష ప్రణాళిక నొకదానిని తయారుచెయ్యాలి. ఈ విధంగా యేర్పడే గ్రామసహకార సంఘాలు గ్రామస్థులకు సంబంధించిన సర్వతోముఖాభివృద్ధికై పని చెయ్యాలి. అన్ని డిపార్టుమెంట్ల సలహాలను అనుసరించి పనిచెయ్యాలి.

ప్రదర్శన ప్రారంభము

డా॥ సుబ్బరాయనుగారు సహకార ప్రదర్శన ప్రారంభోత్సవము సలిపిరి. ప్రభుత్వ అనుగ్రహముకై దేశములో ఇన్నికక్కరగా దుగు పార్టీలు వెలసిన పని యు, వారికి అక్కరలేదని తోచినపుడు కన్నుతెరవినంతనే ఇన్నియు మటుమాయము గాగలవనిరి. భారతస్వాతంత్ర్యమునకోరు కాంగ్రెసు ఒక్కటే నిజమైనపక్షమనిరి (ఈఅన్ని పార్టీలవారు స్వతంత్రకాంక్షయు కోరుచున్నారని సామియప్ప మొదల్యార్‌గారనిరి) నేడు అన్ని పక్షములు నిజముగ స్వాతంత్ర్యమును గోరుచున్నచో మనమిట్టి దౌర్భాగ్య దారుణస్థితి యందుడి యుండము (వర్షం) ప్రజాప్రభుత్వము వచ్చినపుడే మన సహకారోద్యమము అభ్యుదయము పొందగలదు. మనము రష్యా సహకార వ్యవసాయపద్ధతి, చైనా గ్రామపరిక్రమ సహకారసంఘములనుంచి నేర్చుకొనవలసిన దెతమో గలదు.

పత్రికలధరలు లాభాలు

తగ్గింపవలెనని ప్రభుత్వ సంకల్పం

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 27: దేశములో ఉత్పత్తిచేయబడు అన్నిసరకులమీదను నూతికి 20 కన్న ఎక్కువగ ఉత్పత్తిదారుడు లాభంపొందకూడదని ప్రభుత్వవారు నిర్ణయించియున్నారు. పత్రికలనుకూడ ఈ తరగతిలో చేర్చి పత్రికలపైనచ్చు లాభాలకుకూడ ఈ గరిష్ఠప్రమాణాన్ని నిర్ణయింప ప్రభుత్వమువారు ఉద్దేశించుచున్నట్లు తెలియుచున్నది ఈ విధంగా లాభప్రమాణాన్ని నిర్ణయించుటచే మిగతా అమ్మెత్తిం పత్రికోపాధులకు లాభంకలుగు విధమున ఉపయోగింపబడవలెనని ప్రభుత్వవారి ఉద్దేశము. పత్రికల యజమానులు పత్రికల పేజీలసంఖ్య అధికంచేసి వార్తలకు ఎక్కువస్థలము నొసగవలయునని కూడ ప్రభుత్వం ఉద్దేశం.

నిన్నటిదినం ఇచ్చట జరిగిన న్యూస్ ప్రింట్ అడ్వైజరీ కమిటీలో ఈ విషయమై చర్చ జరిగినట్లు తెలియుచున్నది. ప్రత్యేక ఆహ్వానంపై ఈ సమావేశమునకు శ్రీయుతులు కె శ్రీనివాసన్ (హిందు) సి. ఆర్. శ్రీనివాసన్ (స్వదేశమిత్రన్) గార్లు వచ్చియుండిరి.

పత్రికల యజమానుల వాదము

పత్రికల ధరలు తగ్గించుటమయమున పత్రికల యజమానులు ప్రతికూలాభిప్రాయము గలవారై యున్నట్లు ఈ సమావేశపు చర్చలలో విదితమైనది. యుద్ధానంతరం కూడ ప్రస్తుతమున్న ధరలనే నిలిపియుంచ తమ ఉద్దేశమైనట్లున్న యుద్ధానంతరం ఏర్పడగల ఆర్థికమాంద్యవల్ల దెబ్బతిన కుండుటకై ఏర్పాటు అవసరమనియు, కొంత యంత్ర సామగ్రిని తెప్పించుటకు తగు ముత్తు చేర్చవలయునని ప్రస్తుతం పత్రికల ధరల ప్రమాణమును తగ్గింపకూడదనియు పత్రికలయజమానులు వాదించుచున్నారు.

ప్రభుత్వమువారి వాదం

కాని, ప్రభుత్వంవారి వాదాన్ని అంగీకరించుటలేదు. పత్రికలకు ఇంతేసి ధరలకు అమ్మడం న్యాయప్రచారంపై పన్ను వేయడమనునని వీరు చెప్పుచున్నారు. కడచిన మూడుమూసాలలో పత్రికల కివ్వబడిన కాకితపుకోటా మొత్తాన్ని ప్రభుత్వంవారు హెచ్చించి కంట్రోలు ధరలు తగ్గించి మూడుమాసములకు కావలసిన సరకును నిలువచేసికొను సౌకర్యం ఇచ్చినదనియు, కాని పత్రికకూడ ఈసౌకర్యాలవల్ల కలిగిన లాభాన్ని పొదుపుకు చెందునట్లు చర్యతీసికోలేదని ప్రభుత్వంవారు చెప్పుచున్నారు. పత్రికలన్నియు యెక్కువ లాభాలు గణిస్తున్నవనియు, త్వరలో పత్రికల యజమానులు తమ ఆంతరంగతామే పత్రికల ధరలను తగ్గించనిచో ప్రభుత్వంవారే తగుచర్య తీసికొనెదరనియు ఈసమావేశంలో ప్రభుత్వ ప్రతినిధి స్పష్టపరచినట్లు తెలియుచున్నది.

యుద్ధం ముగిసిన పిమ్మట ఆర్థికమాంద్యంవల్ల పత్రికలు దెబ్బతినవచ్చునని తల్చుటకు ఆధారంకనుపడదనియు, అందుచే యిప్పటినుండి కొంత నిలవచేర్చవలెనను వాదము సందర్భము లేదనియు ప్రభుత్వ వర్గాల అభిప్రాయము. పత్రికలకు ఇంకను కాకితం కోటా మొత్తాన్ని అధికం చేసి ధరలు తగ్గించుచున్నట్లు అనుచర్య తీసికొన ప్రభుత్వంవారు సంకల్పించుకొని యున్నట్లు తోచుచున్నది.

'శీఘ్రస్వాతంత్ర్యసిద్ధికి కాంగ్రెస్ పునర్నిర్మాణం జరగాలి'

గాంధిజీ నాయకత్వంలో అచంచల విశ్వాసం

బొంబాయి కాంగ్రెస్‌వాదుల సమావేశంలో తీర్మానాలు

బొంబాయి, అక్టోబరు 28: బొంబాయి రాష్ట్రకాంగ్రెస్ ప్రముఖుల యిష్టాగోష్ఠి సభ నేడిచ్చట సమావేశమయ్యెను. శ్రీ ఎం. కే. పటేల్‌గారిచే సమావేశపరుపబడిన యీ సభకు మహారాష్ట్రము, గుజరాత్, కర్నాటక ప్రతినిధులు దాదాపు 250 మంది హాజరైరి. మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులగు శ్రీ ఎస్. వి. గాడ్గిల్‌గారు అధ్యక్షత వహించిరి.

సభ జయప్రదమగుగాక యని కోరుచు గాంధిమహాత్ముడు, శ్రీమతి సరోజినీ నాయుడు, భూలాభాయ్ దేశాయి, శ్రీ సి. రాజగోపాలాచారి, అసాము మాజీ ప్రధాని శ్రీ గోపీనాథ్ బార్డోలాయ్ గారలు సందేశము లంపిరి.

గాంధిమహాత్ముని నాయకత్వమునందు సంపూర్ణవిశ్వాసము పునరుద్ఘాటించు తీర్మానము, వెంటనే దేశములో తాత్కాలిక జాతీయప్రభుత్వ మేర్పరుచుటకై గాంధిమహాత్ముడు గావించిన సూచనల నామోదించు తీర్మానము, గాంధి-జిన్నా సంభాషణల సమయమున మహాత్ముడవలంబించిన వైఖరి నామోదించు తీర్మానము కోరెను. దేశమునందలి వివిధమతముల వారికి ఏకమత్యము కలిగించుటకు మహాత్ముడు గావించుచున్న అన్నిప్రయత్నములకును ప్రజలు తోడ్పడెదరని సభవారు మహాత్మునికి వాగ్దానము గావించిరి.

కాంగ్రెస్ పునర్నిర్మాణము

కాంగ్రెస్ పునర్నిర్మాణమునకు సంబంధించిన తీర్మానముపై చర్చజరుగుచున్న సమయమున సభ లేపుయర్ధమాము 2 గంటలవరకు వాయిదాపడెను. తీర్మానములో ఈ క్రింది విషయములు కలవు: స్వాతంత్ర్యశేషము శీఘ్రముగా సిద్ధింపవలసిన యెడల కాంగ్రెసును పునర్నిర్మించుట అవసరము. ఇట్టి పునర్నిర్మాణము జరుగవలసిన యెడల దేశములో నేర్పరుపబడినట్టియు, ఇప్పుడు పనిచేయుచున్నట్టి కట్టుదిట్టములు కల అసంఖ్యాకమగు సంస్థలకును కాంగ్రెసు కమిటీలకును యితోధికముగా సన్నిహిత సంబంధ మేర్పడవలెను. కట్టుదిట్టములకు సంస్థలు లేనితావులలో అంతర్లీనముగా నున్న శక్తులను పైకి తీసికొనివచ్చి ఏకముఖముగా నడుపుటకుగాను కాంగ్రెస్ కమిటీలవారు కాంగ్రెస్ పద్ధతులపై సంస్థానల నేర్పరుపవలెను. ఇట్టి పునర్నిర్మాణమునకుగాను కాంగ్రెస్ కమిటీలవారును, కాంగ్రెస్ ప్రచారకులును వెంటనే ఈ క్రిందిపనిపై తో సన్నిహితసంబంధమేర్పరచుకొనవలెను. (1) విద్యార్థుల ప్రతిష్ఠానములు (2) ట్రేడ్ యూనియనులు, కట్టుదిట్టములను సంస్థలు లేని కార్మికులు (3) రుకోణములలోని గుమాస్తాల సంఘములు; కట్టుబట్టమును సంస్థలేని గుమాస్తాలు (4) రయితులు, భూములు లేని వ్యవసాయ కూలీలు (5) కార్మికుల ప్రతిష్ఠానములు (6) ఉపాధ్యాయులు (7) వివిధవృత్తులలోనివారు (8) వర్తకులు.

ఈ బ్యాలెటులను నిర్వర్తింపవలసిన యెడల ప్రజలలో ప్రచారము అవసరము. ఈపని ను కొనసాగించువారిని తర్ఫీదుచేయుటకు కాంగ్రెస్ కమిటీలు శిక్షణకేంద్రముల నేర్పరుపవలెను."

హరిజనసేవ

తాము పనచేయుచున్న యిబ్బందులకండి యీయను విముక్తిలేందని హరిజనులకు కార్యరూపమ నయిప్పటికంటె యెక్కువ సేవనయిటుకంగ్రెసు వారు విధి తాను మరి యొకతీర్మానము తెలుపుచున్నది. (ఆం॥ప్రె)

పట్టణ వార్తలు

కౌన్సిలరుపై అభియోగం

మదరాసు, అక్టోబరు 28: కార్పొరేషను కౌన్సిలరును, మైలాపూరు ఫుడాఫీసు అధ్యక్షులునగు ఎన్. నారాయణయ్యగారిని ఎవరో బ్రాహ్మణుడొకడు వందు హోటలువద్దగల పోవుచుండగ కత్తితోపొడిచినందున, రాయపేట ఆస్పత్రిలో చికిత్స నొందిరి.

ఒకవారం చవుకు కర్ర

మదరాసులో కర్రల కుకొణదారులను సరుగుడు కర్ర సప్లయి చేయబడుచున్నను అందరికి అది అందకుండా వుంది. కనుక రేషనుకార్డు కలవారందరికి నెల నాల్గు వారాలలోఒకవారమయినా విధిగా చవుకు కర్ర యిచ్చునట్లు దేశాట్టులు చేయబడునని అధికారులు ప్రకటించిరి.

చక్కెర రేషనింగు జరుగదు

మదరాసు నగరంలో చక్కెర రేషనింగు చేయబడునని కొన్ని పత్రికలలో ప్రకటింపబడినవార్త సరిగానదనియు, రేషనింగు చేయబడదనియు రూఢిగ తెలియుచున్నది. నేటినుండి చిల్లర దుకాణములలో తిరిగి చక్కెర విక్రయించబడుచున్నది.

కార్పొరేషనులో ప్రొత్తపార్టీ

మదరాసు కార్పొరేషనులో 'లిబరలు మునిసిపలు పార్టీ' అనుపేరను ప్రొత్తగనొక పార్టీని స్థాపించుటకు కొందరు సభ్యులు నిన్న వారింట సమావేశమై నిశ్చయించిరి. 30 తేదీన దీని కార్యవర్గము ఎన్నుకోబడును.

టి. సుందరరావు నాయుడుగారు

యునైటెడు మునిసిపలుపార్టీ సభ్యత్వము నకు రాజీనామా నిచ్చిరి. మేయరు ఎన్నికలందు పార్టీవారు అభ్యర్థిని నిలుపరాదు నాయుడుగారి వాదము, పార్టీవారింకను వారిరాజీనామా నంగీకరించలేదు.

ప్రొత్త పార్టీ తరఫున సుందరరావు నాయుడుగారు, స్వతంత్రుగా కోదండరామొదల్యారు, కాంగ్రెసుపార్టీ తరఫున రాధాకృష్ణపిళ్లై, యునైటెడుపార్టీ తరఫున వేంకటరు మేయరుపదవికి పోటీ చేస్తే నల్గురు అభ్యర్థు లగుదురు. ఇందొదరు విరమింతురో 30 వ తేదీ సాయంకాలం తెలియును.

మేయరు ఎన్నిక

మదరాసు మేయరు ఎన్నికయందు పోటీచేయుటకు యునైటెడు మునిసిపలు పార్టీసభలో నిన్న సాయంకాలం అభ్యర్థిగ ఎం. డామోదరం నాయుడుగారు ఎంచుకోబడిరి. సభకు 12 మంది సభ్యులు హాజరయ్యిరి. టి సుందరరావు నాయుడుగారి పార్టీసభ్యత్వానికి రాజీనామా యింకను అంగీకరించబడలేదు.

గవర్నరుని ఉంచగోరుట

మదరాసు గవర్నరుగారి సేవను, ముఖ్యంగా యుద్ధానికి చేసిన సహాయమును కొనియాడుచు, వారిని యింకకొంతకాలం ఆ పదవియందుంచగోరుటకు మదరాసు మెయిల్‌గారు నవంబరు 2 వ తేదీన విక్టోరియా పబ్లిక్‌హాలులో నొక బహిరంగ సభ చేయదలచిరి. మేయరు అధ్యక్షత వహించును.

ఉద్యోగుల సూచ్చు

బి॥ బి॥ ఎస్. సి. గ్రబ్బుగారు 25 తేదీనుండి యింతోసెల సెలవుసంగబడిరి.

ఖాన్ బి॥ సయ్యదు అబ్దుల్ కాదరు సాహెబుగారు గుంటూరు కలక్టరు పి॥ గోదావరి కలక్టరుగ్రద పెర్సనలు అసిస్టెంటుగ నియమింపబడిరి. అక్కడున్న ఎ. సత్యనారాయణనాయుడుగారు పి॥ గోదావరి డిస్ట్రిక్టలక్టరుగ మారుదురు.

కె.వి పెరక్రుమయ్యంగారు చిత్తూరు డిస్ట్రిక్టలక్టరుగ నియమింపబడిరి.

ఎస్. నరసింహరావుగారు డిస్ట్రిక్టలక్టరు 2 నెలలు సెలవుసంగబడిరి.

వై. శివరామనుగారు దేవలపుమెంటు శాఖ అసిస్టెంటు కార్యదర్శిగ నియమింపబడిరి.

వి. కె. ధర్మరావు మదల్యారుగారు, హోముశాఖ అసిస్టెంటు సెక్రటరీగా నియమింపబడిరి.

హిం. ధ. బోర్డు అధ్యక్షులు చిన్నయ్యపిళ్లైగారు నవంబరు 15 తేదీన రాజీనామా యిచ్చుకొందురు.

డా॥ ఎం. పరాంకుశంగారు, సీనియర్ ఆర్. ఎం. ఒ. దేశీయ వైద్య పాఠశాల ప్రిన్సిపాలుగ 9-10 తేదీలనుండి నియమింపబడిరి. వారిస్థానే డా॥ కె ఎన్. రాజరత్నంగారు నియమింపబడిరి.

ఖాన్ సా॥ మ. అబ్దుల్ అజీజుగారు, డిస్ట్రిక్టలక్టరు 28 తేదీనుండి 2 నెలలు సెలవుసంగబడిరి.

యు ఆనందరావుగారు, ఎగ్జిక్యూటివు ఇంజనీరు 19 తేదీనుండి ఒక నెల సెలవుసంగబడిరి.

మదరాసు యూనివర్సిటీ

పరీక్షా ఫలితాలు

మదరాసు, అక్టోబరు 28: ఇటీవల జరిగిన బి, యల్. బి. వి. యస్. సి. ప్రిలిమినరి ఇంటర్మీడియటు, పరీక్షా ఫలితాలు ఈ నెల 30 తే ప్రకటింపబడును.

రాజా స్నో

మొటిమలు రేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

పెదరుకు వల్లదనము చేకూర్చును. పట్టువంటి పెత్తని కురులను పెంచును.

డా॥ ఆచంట లక్ష్మీపతి

బి. ఎ., ఎం. బి. బి. యస్. (ఉపగ్రంథ) గారిచే ప్రచురింపబడిన తెలుగుగ్రంథములు.

ఆయుర్వేదరక్ష ఎ ని మి ది సంపుటములలో ఇప్పుడు వెలువడి సిద్ధముగా నున్నవి:—(1) భారతీయ విజ్ఞానము రు 2-8-0. (2) దర్శనములు రు 6-4-0. (3) రోగవిజ్ఞానము రు 6-4-0. (4) ఓషధ విజ్ఞానము రు 3-7-0.

ఇతరగ్రంథములు:-(1) నెఱ్ఱూరు అధ్యక్షోపన్యాసములు. (2) నంద్యాల అధ్యక్షోపన్యాసము, ఒక్కింటికి రు 0-2-0. (3) ప్రాచీన భారతదేశము నందు బాలికల విద్యావిధానము. (4) క్షయరోగ నిదానచికిత్స. (5) నూరు ఔషధయోగములు. (6) వైద్యశతక్లోకి. ఒక్కింటికి రు 0-4-0. (7) వైద్యసారము. (8) ఆంధ్రవైద్యచింతామణి ఒక్కింటికి రు 1-0-0.

ఆయుర్వేదరక్ష ఇంగ్లీషులోను, తెలుగులోను అచ్చగుచున్నది.

వలయువారు ఈ క్రింది చిరునామాకు వ్రాయుడు:-

ఆ రో గ్య మ ం ది ర ము,

నరసరావుపేట, గవర్నరుపేట - బెజవాడ.

FERRADAGEN

విటమిన్స్ ఎ, బి, సి, డి, లున్నూ, కాల్షియమ్, పొటాషియమ్, మెగ్నీషియమ్ మొదలగు క్షారలవణములతో చేరి, బలకరమైన మాల్టుతో తయారు చేయబడి, రుచివంతమై, పుష్టినిచ్చు తేనెతో చేర్చబడిన టానిక్ అయియున్నది.

ఇది నీరసముగాను, బలహీనముగాను ఉన్నవారికి, మిక్కిలి పాలిపోయిన వారందరికి, త్వరలో ఆరోగ్యము కలుగజేయును. పిల్లలకు, పెద్దలకు మిక్కిలి ఉపయోగకరమైనది.

ది ఈస్టరన్ డ్రగ్ కంపెనీ,

మచిలీపట్నము.

ఇపుడు నీవు యౌవనంలో వున్నావు. సంతోషంగా కాలంగడుపుతున్నావు. జీవితం ఆనందమయంగావున్నది.

అయితే 25 సం॥ల తరువాత జీవితం యెట్లా వుంటుందో దాని సంగతి గురించి ఆలోచించావా? నిరంతర కార్యవ్యాపృతితో చాలభాగం నీ జీవితం గడిచిన తరువాత ప్రశాంతంగా, జీవిత శేషం గడపాలని నీకు కోరికగా వుండవచ్చు. మాతో సంప్రదిస్తే యీ సుఖానుభవము నిజంగా జరుగుతుంది.

నేషనల్

ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

అగ్ని, ప్రమాదము, మోటార్, నౌక, తదితర సాధారణ భీమాలు

నేషనల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

7, కౌన్సిల్‌హౌస్ స్ట్రీట్, కలకత్తా,

మద్రాసు బ్రాంచి:—నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగు, 362, బ్రాడ్‌వే, హైరోడ్ ఎక్స్టెన్షన్.

సబ్ ఆఫీసులు:—బెంగుళూరు - మధుర.

రాళ్లు వేసిన రిస్టువాచీలు

స్విస్ తయారీలు. వేళ సరిగా చూపును. 12 సంవత్సరముల గ్యారంటీ. క్రోమియంతోను నండ్రపరిచి వేళ నలుదరలను చెరిగిపోయేరకము రూ. 16-8, నులురకము రూ 18-8, రోల్డుగోల్డు వేటెడ్ 4 జాయింట్లు రూ 22. స్త్రీలవైజు రూ 21. క్లాంగ్యులర్ రూ 28. నులురకం రూ 35. రోల్డుగోల్డు 10 సం॥ రూ 40. నులురకం రూ 51. స్త్రీలవైజు రూ 45. రోల్డుగోల్డు రూ 50. పోస్టేజి అ. 10 ఏ 2 గడియారాలకైన ఉచితము. ఒక ఛాంపెన్ ఉచితం.

JUBILEE WATCH Co.,
Post Box No. 12213 Calcutta. (A. P.)

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు చేసిన కళ్ళ నేదు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.

లక్ష్మమ్మ:—బావక్కా! ఏమంటారూ! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతే అగ్గి!

సరస్వతి:—ఆ అడ్రసు నాకుకూడ చెప్పకూ కొన్నింటుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

మీ అదృష్టం ?

మీకు ఘటిల్లే శుభాశుభములను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే మీ అడ్రసు, ఒక పుష్పపేరూ వ్రాసిపంపండి. మీకు రానున్న సంవత్సరములో కలిగే లాభ నష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది, రూపాయలు ఎట్లా దొరుకుతవి, నౌకరీలో అభివృద్ధీ, సతీసుతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లీగిండ్లీ, లాటరీ వ్యాపారములు, మీ జీవితములో ఉన్నతపదవి, మొదలగు విషయములను వ్రాసిపంపగలము: మాకు ఉత్తరము వ్రాయువారికి పూర్తివివరములు వ్రాసి, V. P. P. ద్వారా పంపుదుము; V. P. P. చార్జి రూ. 1-4-0. పోస్టేజి ప్రత్యేకము. వివరములకు:— 4 (2-91)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City.

★ జీవిత భీమాకు ★

బాంబే మ్యూచుయల్

లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

బాంబే మ్యూచుయల్ బిల్డింగు

హార్నబి రోడ్, బొంబాయి.

ఇండియాలో పురాతన భీమా సంస్థ

చీఫ్ ఏజంట్లు: ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,

బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., సేలం.

వి॥ గో॥ డెల్టా రైతు సంఘమువారి కోరికలు

ధాన్యాధర రు 12ఉండాలనితీర్మానం

(స్వకీయవిశేషరి)

ఏలూరు, అక్టోబరు 24: గోదావరి పశ్చిమ డెల్టా రైతు సంఘ కార్యనిర్వాహక వర్గసమావేశ మొకటి నేడు పెదగొండ్రగ్రామములో సభ్యులు శ్రీ జన్నాది లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగెను.

ప్రస్తుతము రానున్న వరిపంటకు, 2 వ రకం వరిధాన్యమునకు, రైతు పురివద్ద 2 ఇంపీరియల్ మణుగుల ధాన్యమునకు రు 12 చొ॥ ధర నిర్ణయించవలసినదిగా, ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానింపబడెను.

రైతు ధాన్యము రిక్విజిషను చేయునపుడు ప్రభుత్వము రైతుపురివద్దనే ధాన్యము తీసికొనవలెనుగాని, ధాన్యమును బంధ్లపై లోలంబాగ్యతి రైతుపై ఉంచరాదనీ, మిలులలో ధాన్యమును మిల్లుచేసే రేటు బస్తా 1 కి రూ 0-6-0 చొ॥ నిర్ణయించవలెననీ తీర్మానింపబడెను.

కో-ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషను లున్నచోట్లు, వాటిని కూడ రేషనింగు ఏరియాలకు, బియ్యము సప్లయి చేయు టోకువర్తకుల క్రింద పరిగణింపవలెననీ, వానికి అవసరమైన మిల్లులు ప్రభుత్వమువారే యిప్పించవలెననీ తీర్మానింపబడెను.

రిక్విజిషను అధికారులు కోరినపుడు, ధాన్యమును యిచ్చుటయో, లేక బియ్యమును యిచ్చుటయో రైతు తన వీలును బట్టి తానే నిర్ణయించుకొనునట్లు, రిక్విజిషను నియమములను మార్చవలయునని కూడ ప్రభుత్వమును కోరుచూ తీర్మానింపబడెను.

అగ్రికల్చరల్ అసోసియేషన్

మద్రాసు అగ్రికల్చరల్ అసోసియేషన్ పశ్చిమగోదావరి జిల్లాశాఖ సర్వసభ్య సమావేశము పెదగొండ గ్రామములో శ్రీ మన్నెబుల్లి తిరుపతిరాయుడుగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ జన్నాది లక్ష్మయ్య నాయుడుగారు, జిల్లాశాఖ అధ్యక్షులగను, శ్రీ మన్నెబుల్లి తిరుపతిరాయుడుగారు ఉపాధ్యక్షులుగను, శ్రీ తల్లాప్రగడ వీరవెంకట సత్యనారాయణ శర్మగారు కార్యదర్శిగను ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి. రాష్ట్రీయసంఘ కార్యనిర్వాహకవర్గమున కీజిల్లా నుండి శ్రీయుతులు జన్నాది లక్ష్మయ్యనాయుడుగారు, శ్రీ పట్టి పుల్లయ్యనాయుడుగారు ప్రతినిధులుగ ఎన్నుకొనబడిరి.

ఏలూరులో బియ్యపుధర హెచ్చింపు

ఏలూరు రేషనుబియ్యపు టోకువర్తకులు చుట్టుప్రక్కల గ్రామములనుండి ధాన్యము సప్లయి చేయుటకు అవకాశములు లేనందున, జిల్లాకలెక్టరుగారు, జిల్లాగ్రైయిను పర్చేసింగు ఆఫీసరువారి సహాయముతో బియ్యమే సప్లయిచేయుచుటకు ఏర్పాట్లు చేసియున్నారు. ఇదివరలో ఏలూరుపట్టణమందు మొదటి రకం బియ్యం టోకుధర మణుకు 1 కి రు 8-6-9 ఉండెడిది. ఇప్పుడు గ్రైయిను పర్చేసింగు ఆఫీసరుగారు పూళ్ళ, భీమడోలు, చేబ్రోలు వగైరా గ్రామములలోని మిల్లులకే బియ్యమునకు మణుకు 1 కి రు 8-6-0 చొ॥ ఇచ్చి బియ్యం సప్లయిచేయుచున్నందున, అటి నుండి ఏలూరునకు బియ్యముచేర్చి, తిరిగి అమ్ముటకు రు 8-6-9 ధరకు సాగ్రహపడదని, ఏలూరుటోకుబియ్యపువర్తకులువిన్నవించిన మీదట జిల్లా కలెక్టరుగారి రిబియ్యము టోకుధర మణుకు 1 కి రు 8-6-9 నుండి రు 8-10-1 కి, చిల్లరధర శేరు 1 కి రు 0-3-10 నుండి రు 0-3-11 కి హెచ్చించిరి. ఈ గ్రామములనుండి కాక, ఇదివరలో గ్రైయిను పర్చేసింగు ఆఫీసరుగారు పెదగొండ, భీమవరం మున్నగు దూర గ్రామములలో గూడ ఏలూరు రేషను వర్తకుల కొరకు ధాన్యం రిక్విజిషను చేసియున్నట్లు దివరలో వ్రాసియుండిరి. అధాన్యముకూడ ఏలూరు చేరవేసి, బియ్యంచేసి అమ్ముటకు అధికముగా ఖర్చులైనవి గనుక బియ్యము ధర, కనీసము, మణుకు 1 కి రు 8-15-9 యైనా నిర్ణయించినగాని, నష్టపడుదుమని వర్తకులు విన్నవించినట్లు, కలెక్టరుగారు త్వరలోనే ఈ విషయమై కూడ ఉత్తర్వులు వేయనున్నట్లు దెలియవచ్చెను.

దంపుడుబియ్యం సప్లయి

ఏలూరు రేషనింగు ఏరియాకు దంపుడు బియ్యపుసప్లయి చేయుటకు ఏర్పాట్లన్నియు పూర్తియై ఈ వారమునుండి, సప్లయి చేయుటకు నిశ్చయింపబడినది. ధరలు మొదటిరకం బియ్యం 100 శేర్ల బస్తా 1 కి రు 27-12-3, 2 వ రకం బస్తా 1 కి రు 26-12-3 గాను, శేరు 1 కి 1 వ రకం రు 0-4-7, 2 వ రకం రు 0-4-5 గాను నిర్ణయింపబడినది.

పంచదార ఖరీదు పౌండు 1 కి రు 0-11-0 నుండి రు 0-11-9 కి హెచ్చుచేయబడినది.

నారాయణదాస పట్రోత్సవం

"శ్రీ నారాయణదాస పట్రోత్సవము"ను తన కాలవ్యవధి లేక పోవుటచే (21-1-45) కి జరుపుటకు తీర్మానించబడిన దని శ్రీకాంగ్రేసుల సూర్యనారాయణమూర్తిగారు వ్రాసిరి.

కర్నూలు జిల్లా కాంగ్రెసువాదులు

కమ్యూనిస్టులను చేర్చుకొను విషయమున అభిప్రాయభేదములు

(స్వకీయ విశేషరి)

నంద్యాల, అక్టోబరు 24: యిచటనున్న మెస్సు కర్నూలు జిల్లా కాంగ్రెసు ప్రచారకుల సమావేశము జరుపబడెను. మొదటి రోజున శ్రీయుతులు కొమ్మూరి లక్ష్మీనరసింహగారును, రంగనాథరావుగారు॥ పైన సుబ్రహ్మణ్యశర్మగారును అధ్యక్షతవహించి.

ఈ మధ్య పరమపదించిన కాంగ్రెసు ప్రచారకుల కాంగ్రెసువాయకుల యిచ్ఛలను విచారమును వెల్లడించిరి. గాంధి తిన్నాగార్లు తిరిగి సమావేశ మవవలెనని రాజకీయభేదీ లెల్లరను వెంటనే విడుదల గావింపవలెనని శ్రీ మహాత్మాగాంధిగారి నాయకత్వమున సంపూర్ణవిశ్వాసమును సభవారు ప్రకటించిరి.

కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు, ఇతరులు కృషిచేసి ప్రజానీక చేయవలసియున్నదని డాక్టరు సైప సుబ్రహ్మణ్యశర్మగారు పునర్నొక్కిరి. అనంతరము కాంగ్రెసు కార్యక్రమమును కొనసాగించ జిల్లా కాంగ్రెసుకమిటీని పునర్గఠించుటకును, కార్యవర్గము నెన్నుకొనిరి. డాక్టరు సైప సుబ్రహ్మణ్యశర్మగారు అధ్యక్షులుగను, శ్రీయుతులు జె. స్వామిరెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగను, శ్రీయుతులు ఆల్వ కొండ వెంకటసుబ్బయ్యగారు కాంగ్రెసీయ కార్యదర్శిగను, శ్రీయుతులు ఆర్. కే. రామలింగారెడ్డిగారు సంయుక్త కార్యదర్శిగను యెన్నుకొనబడిరి. కార్యవర్గమున సభ్యులుగా యితరులు కమ్యూనిస్టులనుగూడా యెన్నుకొనిరి.

నిన్నటిసాయంత్రమున జరిగిన సమావేశమున కమ్యూనిస్టులను కాంగ్రెసు సంఘ కార్యవర్గముల నెన్నుకొనుట దగునా అను విషయమై విపులచర్చ జరిగెను.

యీ విషయమై మహాత్మా గాంధిగారికి వ్రాసి, వారినిర్ణయము వచ్చువరకును సమావేశమును వాయిదా వేయుటకు రెండవరోజు సమావేశమున ఏకగ్రీవముగా తీర్మానించబడెను.

గుంటూరు యువజన కాంగ్రెస్

గుంటూరు, అక్టోబరు 23: గుంటూరు పట్టణ యువజన కాంగ్రెసు కార్యవర్గమునకు ఈ క్రిందివారు యెన్నుకొనబడిరి.

డా॥ యస్. జేమ్సుపంతులు గారు అధ్యక్షులు, జి. బలరాముగారు ఉపాధ్యక్షులు, యస్. బాలకోటయ్యగారు కార్యదర్శి, బి. సత్యనారాయణగారు సహాయ కార్యదర్శి, యన్. ఆర్. కోటేశ్వరరావుగారు (కార్మికశాఖ కార్యదర్శి,) త్రిపురములు లక్ష్మయ్యగారు కోశాధిపతి, యస్. విశ్వనాథంగారు, జె. వీరరాఘవులుగారు, దొడ్డి వెంకటేశ్వర్లుగారు, బి. మస్తాన్‌రావుగారు. జి. సూర్యనారాయణగారు.

రు. 12 లే సరియైన ధర

జి. యల్. నారాయణగారి ప్రకటన

నిడుబ్రోలు, అక్టోబరు 26. ఆంధ్రరాష్ట్ర ధాన్య ఉత్పత్తి దార్ల కన్సీలు, కార్యదర్శి శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు తూర్పుగోదావరిజిల్లా ధూపాస్వాముల సభవారు బస్తా 1 కి రూ 11 ధర నిర్ణయించాలని చేసిన తీర్మానమును ఖండించుచూ యీక్రింది ప్రకటన చేయుచున్నారు:

"గడచిన వారము తూర్పు గోదావరి జిల్లా ధూపాస్వాములు ధాన్య ఉత్పత్తిదార్ల సభ శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారి అధ్యక్షతన సమావేశమై ధాన్యం బస్తా ధర రూ 11 వుండాలని తీర్మానించినట్లు పత్రికలలో ప్రకటితమైంది. అసభ ఆ జిల్లా లో నిరైతు సంఘ, అన్వర్థాన జపిట్లు గూడా ప్రకటించారు. అక్టోబరు 14 తే నిడుబ్రోలులో జరిగిన ఆంధ్రరాష్ట్ర ధాన్య ఉత్పత్తిదార్ల మహాసభలో బస్తా 1 కి రూ 12 ధర వుండాలని ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

నిడుబ్రోలు రాష్ట్రీయమహాసభ తీర్మానాలను భగ్నంచేయ నద్దేశించి కమ్యూనిస్టులు వారి అన్వర్థాన జపిట్లు చేయుచున్న రైతు సంఘాల యూజమాన్యాన ఉత్పత్తిదార్ల సభలు జిల్లాలలో జరుపుటకు యేర్పాట్లు చేస్తూవుండుటను రైతులు గమనించి తమ జాగ్రత్తతో మెలగవలయునని రైతులకు విన్నవించుచున్నాను.

తూ॥ గో॥ జిల్లా సభ కార్యకర్త వహించిన సూర్యనారాయణమూర్తినాయుడు గారు మిల్లుయజమానుల సంఘ తో సంబంధంలేని రైతాంగం గ్రహించాలి.

రాష్ట్ర ఉత్పత్తిదార్లు నిడుబ్రోలుమహాసభ తీర్మానాలే పాటించి యిప్పటి నిజ్వాధరలు పెంచకుండానే స్వాధీనపరుచు 12 0-0 ధర నిర్ణయించి ఉత్పత్తిదార్ల రక్షణకు తోడ్పడవలయునని కోరుచున్నాను.

దేశభక్తునికి నిర్బంధితుల కానుక

గుంటూరులో సమర్పణోత్సవం

(స్వకీయ విశేషరి)

గుంటూరు, అక్టోబరు 25: శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి సన్మానము నిమిత్తం రాజకీయ నిర్బంధితులు వసూలుచేసి పంపిన కానుక నిన్న సాయంకాలము శ్రీయుత కోలవెన్ను రామకోటీశ్వరరావు ఎం. ఎల్. ఏ గారి అధ్యక్షత క్రింద దేశభక్తుని గృహములో జరుపబడెను. వివిధవర్గములవారు, పురప్రముఖులు, స్త్రీలు, సభకు విచ్చేశారు.

శ్రీయుత కొండా వెంకటప్పయ్య పంతులుగారి దేశసేవను గూర్చియు, ఆంధ్రోద్యమమునకు చేసిన అపార సేవను గూర్చియు శ్రీయుతులు రాజకోటీశ్వరరావు, నుల్లంపల్లి సోమశేఖరశర్మ ఎం. ఎ., యేకా లక్ష్మీనరసిహము పంతులు, మందలపర్తి ఉపేంద్రశర్మగార్లు చెప్పారు.

శ్రీయుత నేతి నలపతి రావుగారు తంజావూరు జైలులో శ్రీ దేశభక్తుని సన్మానముకొరకు వసూలు చేసిన రూ 258/- ని. ఖద్దరు దోవతులు, పండ్లు పువ్వులతో సమర్పించారు.

శ్రీయుత దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఈ సన్మానముకు కృతజ్ఞతాపూర్వక నందనము లర్పించుచు, తాము అనుకొన్న ప్రకారము చేయవలసిన దేశసేవ, సంఘసేవ చేయలేదని చెప్పుచు, మిత్రులు తమ్ముగూర్చి చెప్పిన అతిప్రాయములు కేవల అతిశయోక్తి యని చెప్పి ముఖ్యముగా తమ్ము ఈసేవామార్గములో దింపినవారు తమ విద్యాగురువులు డాక్టరు యూల్ దొరగారు. తర్వాత మిత్రులుకూడా గేమ దృష్టిని దేశసేవపై మరలింప తీర్మానించిరని సెలవిచ్చారు. ఈ క్లిష్టపరిస్థితులలో ప్రతి మానవుడు సంఘసేవ, దేశసేవ చేసి, మానవ కల్యాణమునకు తోడ్పడవలెనని కోరుచు, మహాత్మాగాంధిగారి జీవితమును ఆదర్శముగా నుంచుకోవాలే యని కోరారు.

శ్రీ వారు రూ 258/- స్వీకరించుచు, తమకు యిద్దరు స్నేహితులు పంపిన రూ 300/- కూడా చేర్చి, మొత్తము రూ 558/- రాజకీయ ఖైదీల కుటుంబములకై వినియోగించవలెనని, శ్రీ దేశభక్తుడు కోరారు.

శ్రీ కాళేశ్వర రావుగారి ప్రకటన

బెజవాడ, అక్టోబరు 24: దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి సన్మానసంఘ అధ్యక్షులైన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు యీ క్రింది ప్రకటన చేయుచున్నారు:

కొంతకాలముక్రిందట ఆంధ్రదేశపు ప్రముఖనాయకులైన దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారికి సన్మానము జరుపవలెనని సన్మానసంఘమును ఏర్పాటు చేసితిమి కాని కస్తూరిబా నిధి వసూళ్ల మూలమున ఈ పనిని చురుకుగా సాగించలేకపోయితిమి. ఆంధ్రులందరూ యిప్పుడు అత్యుత్సాహముతో శ్రద్ధావంతులై యీ పనికి పూనుకొనవలెను. దేశభక్తనిధి వసూళ్లకు వెంటనే ప్రతి ఆంధ్రుడును సహాయపడాలి. మొదట శ్రీవారి తైలచిత్రమును, వీరిసేవను విశదీకరించు పుస్తకమును తయారుచేయించవలెనని ఉద్దేశించితిమి. ఇప్పుడు కనీసము ఒకలక్ష రూపాయలైనను వసూలుచేయ సంకల్పించితిమి. కాన ఆంధ్రదేశపు నాయకులందరూ జిల్లాసంఘాల నేర్పాటుచేసి వసూళ్లను ప్రారంభించి, ఆ వసూలును సన్మానసంఘ కోశాధికారియైన శ్రీ సి. రాజగోపాలాచార్లు డాక్టరు, గవర్నరుపేట, బెజవాడకు పంపవలెనని ప్రార్థించుచున్నాను.

WELDING - - - - ELECTRODES

for Best Steel, Mild Steel, Cast Iron and Gas Welding.

BRUSHWARE :
Industrial & Commercial Purposes in 300 varieties.

ENAMELWARE :
Holloware, Hospital Requisites, Electric shades and sign boards.

GLASSWARE :
Chimneys, Tumblers and Globes of all types.

Genuine trade enquiries are cordially invited.

For particulars Please apply to Selling Agents :
LIBRA AGENCIES,
Manufacturers' Agents,
2, Bunder Street,
Post Box No. 1203.
MADRAS.

Grams "MYSILK".



కార్నిక్స్ ఏగ్ మిక్చర్

మలేరియా, యిన్‌ఫ్లూయంజా యితర జ్వరము లకు దివ్యమైన చిత్సా.

ఇండో-బాం.

సమస్తమైన బాధలకు, నొప్పులకు పెంటనే గుణమిచ్చును.

కార్నిక్ బాలామృత్

పిల్లలకు మంచి టానిక్. కొద్దిరోజుల్లో ఆరోగ్యం పెంపొందించును.

ఖరీదు రు 1/- ఏజక్ గు 8/-

KARNIK BROS, BOMBAY 4.

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

మద్రాసు సిటీలోను, ప్రాతినిధ్యములేని ఇతర రాష్ట్రములందును కంపెనీకరపున పనిచేయుటకు, పలుకుబడిగలవారినుండి దరఖాస్తులు కావలెను. సరసమైన ప్రీమియంపుటేట్లరు! మితవ్యయముతోగూడిన నిర్వహణమునకు, క్లెయిములశీఘ్రపరిష్కారమునకు ఈ కంపెనీ పేరొంది నడిగాన కంపెనీకరపున వ్యాపారముచేయుట చాల సులభము.

మంచి అనుభవము వ్యాపారదక్షత కలవారికి, జీతము. అలవెన్సుమీద డిస్ట్రిక్టు ఆఫ్ జైజరుల ఉద్యోగములు యివ్వబడును.

దుగతవివరములకు, దరఖాస్తు వ్రాసి కడుగవచ్చును. ప్రాంతి క్షేత్రపరి.

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లి॥

187, మౌంట్‌రోడ్, మద్రాసు.





టోష్ టీ

ఏజంట్లు:—దాల్మియా ట్రేడింగ్ యేజన్సీ, 23, వైనియప్పనాయక్ వీధి, మద్రాసు.

మహామ్స్ పిల్సు

అసలైన దాంపత్యసౌఖ్యమునకు

హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒకపెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్స్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామ్స్ సైట్ పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, వైనాబజారురోడ్డు, మద్రాసు

జి. బి. మంఘూరామ్సు

శ్రేష్ఠమైన

బిస్కటులు చాకోలెట్లు

ఇవి మాత్రమే యిపుడు లభింపగల

గోధుమ బిస్కట్లు

సత్తువనిచ్చు ఆహారము బిస్కటులలో పాలు, వెన్న, గ్లూకోస్ కలిపియున్నవి.

అన్నిరకములు బిస్కటులు

గాలిబోరని కార్టోన్సులోను, ఫ్యాన్సీ ప్రజంటేషన్ పెట్టెలలోను, టిన్నులలోను దొరకును.

స్టాకిస్టులు కావలెను.

ఎస్. అహమ్మద్ అలి, వి. ఆర్. తోటబ్రదర్సు అండ్ కంపెనీ,

పో. బా. నెం. 1503, మదరాసు.

Making "West End" Watches for you



మెయిన్ స్ప్రింగు!

గడియారమును నడిపించే శక్తియంతా మెయిన్ స్ప్రింగు. అది సన్నని పొడవాటి పలచని పెంపు పుస్కరేసు. దానిలో గట్టిగా చుట్టబడి యుండును. అది వదులైన కొద్దీ, దాని శక్తి యితర చక్రాలద్వారా యెస్కేప్ చక్రానికి ఆపాదిస్తుంది. నిముషము తయారవే యుగళిగే శ్రేష్ఠమైన పనిముట్టుగా "వెస్ట్ ఎండ్" మెయిన్ స్ప్రింగులు ప్రతి పరీక్షలో నెగ్గును.

రవాణాకు సరిగా లేనందున ప్రకటించిన రకాలన్నీ దొరకక పోవచ్చును. స్టాకులో వున్నచోటకు ఆర్డరు నిర్వహింపబడును. ఇటీవలి వేవర్ కంట్రోల్ ఆర్డరు క్రింద. కేవలం సరవలేనందుకు చింతిస్తున్నాము.

డోర్సు
"16" సైజు
నికిల్ సిల్వర్ కేసు .... రు. 26/-

వెస్ట్ ఎండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి & కలకత్తా.

WEST END WATCH CO.
BOMBAY CALCUTTA

బియ్యం, పిండిమిల్లు యజమానులకు
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్స్" సింథెటిక్ యెమెరీ
"అలిరాక్స్" సరియైన యెమెరీ

"అలిరాక్స్" వస్త్రయి డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను, వైజ్ఞానికశాలచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:

THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.

ఇతర వివరములకు:—

M/s. CORDON WOODROFFE & CO, (Madras) Ltd.,
Post Box No 42. MADRAS.

యుద్ధంలో డన్‌లప్



అమ్మితిమ్మి తేల్చేది

యుద్ధం తరువాత యుద్ధంచొప్పున మిత్రరాజ్యాలు విజయం పొందుతున్నాయి. విజయాన్ని నిర్ణయించేది మిత్ర ఫిరంగిదళంయొక్క బలాధిక్యత. ఫిరంగులు అతిచురుకుగా వెళ్ళగలుగుతూ వుండాలి. యంత్రసహాయంతో నడిచినప్పటికీ, సైనికులు లాగినప్పటికీ ఏవిధంగానయినా, మిత్ర భారీ, తేలిక ఫిరంగులు వేగంగా వెళ్లుతూనే వుండాలి. అందువల్ల, టైరులకు కలిగే నొత్తిడి విపరీతం. ఎగుడు దిగుడు ప్రదేశాలలో, రాళ్లల్లో రప్పల్లో ప్రయాణం చెయ్యడం మాత్రమే కాకుండా, ఈ టైరులు ఫిరంగులు వ్రేలినప్పుడు ఘోరంగా శ్రమపడాలి. వీటినికూడా ఇవి తట్టుకోవాలి. ఇటువంటి పరిస్థితులను ఎదుర్కోవలసినంత దృఢంగా టైరులు ఇదివరకు ఎన్నడూ నిర్మించబడలేదు. శాంతి సమయంలో ఒక సంవత్సరంలో కలిగే అనుభవం యుద్ధసమయంలో ఒక్కరోజున వస్తుంది. యుద్ధంలో డన్‌లప్ టైరులు విజయవంతంగా పనిచేస్తున్నప్పటికీ, టైరు నిర్మాణంగురించి ఇంకా పరిశోధనలు నేర్చుకుంటున్నాము. యుద్ధానంతర సంవత్సరాలలో డన్‌లప్ టైరులు ఇంకా బలిష్ఠంగా, క్షేమకరమైనవిగా, చవకగా తయారుచెయ్యబడుతూ యనడానికి ఈ గుణపాఠాలే గ్యారంటీ.

డన్‌లప్

యుద్ధ, శాంతి సమయాలలో ఎల్లప్పుడు అగ్రస్థానమే.

DK 257 TG

చేనేతపారిశ్రామిక ప్రతినిధుల సమావేశం

ఆదోని, అక్టోబరు 26: మెస్టయిలు కంట్రోలుబోర్డుందు చేనేతపారిశ్రామిక సంఘసభ్యులగు శ్రీ మాచాని సోమప్పగారి అగ్రాసనాధిపత్యమున 25 వ తేదీన యమ్మిగనూరులో జరిగిన చేనేతపారిశ్రామిక ప్రతినిధులు సమావేశమైరి.

బొంబాయిలోను, పంజాబులోను వాయస్రాయ్‌రాష్ట్రాలు మొదలయినచోట్ల ఇచ్చినప్రకారం ఒక్కొక్కమనిషికి 18 గజాలగుడ్డను ఇవ్వవలసినదని ఆంధ్రవాణిజ్యసంఘమువారు బొంబాయి టెక్స్టయిలు కమీషనరుగారిని కోరినటు 23 వ తేదీ పత్రికలో ప్రకటింపబడుటవల్ల తెలిసింది. ఈవిషయాన్ని బాగా పర్యాలోచింపగా ఈ రాష్ట్రములో ఈ రాష్ట్రాని కంతకు సరిపోయేగుడ్డను తయారుచేస్తూ 15 లక్షల మంది చేనేతపారిశ్రామికులకు పనికల్పిస్తూన్న 4 లక్షల చేనేతమగ్గములు ఊనికిని ఆంధ్రవాణిజ్య సంఘమువారు పూర్తిగ మరచిపోయినట్లు తెలుస్తోంది. అసలు ఇది వరకు ఉన్నమనిషికి 10 గజాల మిల్లుగుడ్డ పంపిణీయే అనేక చేనేతపారిశ్రామికుల జీవనోపాధికి విఘాతం కలిగించి తరతరాల నుంచి వస్తూన్న చేనేతపరిశ్రమపై దెబ్బ తీస్తుంది.

అందుచేత ఈ 10 గజాలను 5 గజాలుగ తగ్గించి పురాతనమైన చేనేతపరిశ్రమను తన్మూలమున రక్షింతురని ఈసభవారు టెక్స్టయిలు కంట్రోలు కమీషనరు ఆఫ్ ఇండియా బొంబాయిగారిని ప్రార్థిస్తూ తీర్మానించిరి. (స్వ. వి.)

హిందూపురము వ్లేగు పరిస్థితులు

అక్టోబరు 26: మదరాసు పబ్లిక్ హెల్తు డైరెక్టరుగారైన డా॥ ఆర్. యం. మ్యాథ్యూగారితో స్థానికమునిసిపల్ స్పెషల్ ఆఫీసరుగారు నిన్నటి రోజున సంప్రదించి ఈ రోజునుండి పూర్తి బయట హెల్తు క్యాంపు వద్ద ప్రత్యేకపెట్లు నిర్మించువరకు (స్కూళ్లకారకు) పాఠశాలలు మూయుటకు నేడు ఉత్తరవు చేసిరి. డైరెక్టరుగారు నిన్నటి రాత్రి మదరాసుకు వెళ్లిరి.

అడ్వయిజరుగారి రాక

మదరాసు గవర్నరుగారి అడ్వయిజరుగారైన శ్రీ. టి. ఆస్టిన్‌గారు 24-10-44 వ తేదీ రాత్రి 2 ఘంటలకు బెంగుళూరుమెయిలులో స్పెషల్ సెలూన్‌లో యిచటికి విచ్చేసిరి. స్థానికాధికారులు వారికి స్వాగతమొసగిరి. నిన్న పబ్లికు హెల్తు డైరెక్టరుగారైన డా॥ ఆర్. ఎం. మ్యాథ్యూగారితోకలిసి హిందూపురమును, చుట్టుప్రక్కల హెల్తు క్యాంపులను తనిఖీచేసిరి. ఆసాయంకాలము అడ్వయిజరుగారు లేపాక్షి దేవాలయమును చూచిరి. సదరు దేవాలయమునకు సరియగు కాపలాలేనందువల్ల ఒక్క కాపలావానిని నియమింప సమ్మతించిరి. రాత్రి బెంగుళూరుమెయిలులో మదరాసుకు వెళ్లిరి.

తునిలో కలరా తగ్గుముఖం

తుని, అక్టోబరు 25: యీ పట్టణంలో కలరా స్వల్పముగా ఆరంభమయినట్టు సుమారు 10 రోజులక్రిందట వెలువడిన 'ఆంధ్రపత్రిక'లో ఉదహరించబడినది. ఇంతవరకు మొత్తం మీద 48 మందికి తగిలి 17 చనిపోయిరి. కొత్తకేసులు ఏమీలేవు.

మరొకరి ఎడ్లజతను అమ్మినందుకు శిక్ష

తాడేపల్లిగూడెం, అక్టోబరు 25: స్థానిక స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు శ్రీ యమ్. రంగారావునాయుడుగారు అత్తిలి పోలీసువారిచే తమ కోర్టులో దాఖలు చేయబడిన బద్ధిరాజు కొండోపాడు గ్రామ కాపురస్తుడు జేరా అచ్చన్న అను శాతను రెండు ఎద్దులను చోరిగా తోలుకునిపోయి జ్వారపూడిలో అమ్మినాడని దాఖలుచేసిన కేసును విచారించి ముద్దాయికి 4 మాసములు కఠినశిక్షను విధించిరి. (స్వ. వి.)

ఆంధ్రపండితులకు బిరుదులు

తిరుపతి, అక్టోబరు 28: సంయుక్తరాష్ట్రము నందలి సంస్కృతకార్యాలయము యొక్క 15 వ వార్షికోత్సవ సందర్భమున శ్రీయుత సి. గోపాలకృష్ణాచార్యులు, శ్రీ కె. దక్షిణామూర్తిశాస్త్రులు, శ్రీ టి. కె. వి. యన్. సుదర్శనాచార్యులుగార్లు "సాహిత్యసూరి" "వేదాంతాలంకార" "తర్కభూషణ" అను బిరుదములచే సన్మానింపబడిరి. పై కనిన ముగ్గురు పండితులన్నా, తిరుపతి శ్రీ వేంకటేశ్వరసంస్కృత కళాశాలయందు సాహిత్య, అద్వైత వేదాంత, న్యాయ శిరోమణి కక్ష్యలకు ప్రధానాధ్యాపకులుగ నున్నారు.

ఆయుర్వేద వైద్యులకు విజ్ఞప్తి

"ఆంధ్రరాష్ట్రములోని అన్నిజిల్లాలలో జిల్లా; తాలూకా; ఫిర్కా వైద్యసభలు జరిపి ఆయాసంఘములకు నూతన కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరిపి వాటి ఫలితములు 10-11-44 లోగా మా కార్యస్థానమునకు తెలపవలసినదిగా ఆంధ్ర వైద్యమండలికార్యదర్శి పసుపులేటికృష్ణమూర్తిగారు వ్రాయుచున్నారు.

గుంటూరు జిల్లా సహకారస్టోర్సు సమావేశం

వ్యవహర్తలకు రిజస్ట్రాక్ హెచ్చరిక

గుంటూరు, అక్టోబరు 25: రెండవ గుంటూరు జిల్లా సహకార స్టోర్సుల మహాసభ నిన్న సాయంకాలము, శ్రీ ఈ దినము శ్రీయుత ఆర్. సూర్యనారాయణరావు బి. ఏ, (మద్రాసు)గారి అధ్యక్షతక్రింద జరుపబడెను. సభను మద్రాసు రాష్ట్రీయ సహకారసంఘముల రిజిస్ట్రారు శ్రీయుత డబ్ల్యు. ఆర్. యస్. సత్యనాథన్ ఐ. సి. యస్. గారు ప్రారంభించారు. ఈ జిల్లాలో సహకారసంఘములలో పని చేయు సహకారులు సభకు విచ్చేశారు.

గుంటూరుజిల్లా కేంద్రస్టోర్సు అధ్యక్షులగు శ్రీయుత దాసరి శ్రీమన్నారాయణ చౌదరి బి. ఎ, బి. ఎల్., వచ్చిన ప్రతినిధులను, పెద్దలను, ఆహ్వానించుచు గుంటూరుజిల్లాలో సహకారస్టోర్సు సంఖ్య పెరుగుటయే గాక, ప్రజలకు చాల ప్రయోజనకారిగా పనిచేయుచున్నదని మనవిచేశారు.

ఈ స్టోర్సు గత నాలుగు సంవత్సరముల నుండి యే విధముగా దినదినాభివృద్ధిగాంచుచున్నవో చెప్పారు. ఈ అభివృద్ధికి తోడ్పడు సహకార సిబ్బందిని రిజిస్ట్రారుగారు ఆలాగే మరొక సంవత్సర ముంచవలెనని కోరారు.

తర్వాత శ్రీయుత సత్యనాథన్‌గారు సభను ప్రారంభించుచు ఈ గౌరవము తమ కొసంగిన గుంటూరు సహకారస్టోర్సు అధ్యక్షులకు, సభ్యులకు తమ వందనము లర్పించారు.

గుంటూరుజిల్లాలో సహకారస్టోర్సుల అభివృద్ధిగూర్చి అభినందించుచు అన్ని ప్రాంతములలోనుసహకారసంఘములు పెంపొందుచున్నవని చెప్పిరి. దీనికి కారణము యుద్ధపరిస్థితులు. వ్యాపారము కేవలము వర్తకుల చేతులలో నుండుటవల్ల, ప్రతి వస్తువును ఎక్కువధరలకు "నల్లమార్కెట్లో" అమ్మి అమితలాభములు పొందుచున్నారని చెప్పారు. కాన ప్రజలు సహకార సంఘములయందు మిక్కిలి ఉత్సాహమును చూపుచున్నారనియు, ఈ ఉత్సాహమే ప్రజలు యుద్ధానంతరమునందుకూడా చూపవలెననిరి.

కాని ఈక్రింది వినయములను గమనించవలెనని శ్రీ సత్యనాథన్ గారు హెచ్చరించారు.

ఆర్థికపరిస్థితి బాగుగా నుండవలెనన్న, యెక్కువ పెట్టుబడియుండునట్లు ప్రతి సహకారస్టోర్సును చూడవలెను. ఏలాటి నష్టము రాకుండుటకు, యేసమయములో యేవస్తువును కొనవలెనో జాగ్రతగా గమనించవలెను. పనికిరాని వస్తువులు రెవెన్యూ డిపార్టుమెంటువారు రవాణాచేసిన పటికిని నిరాకరించవలెను. ప్రాథమిక సంఘములకు, కేంద్రసంఘమునకు అన్యోన్యత హెచ్చింపచూడవలెను.

ఉత్పత్తి కేంద్రములనుండియే వీలైనంవరకు సరుకులు సరియైన ధరలకు కొనవలెనని కోరారు.

పాశ్చాత్యదేశములవలె సహకార సంఘములు ఉత్పత్తికేంద్రములను నడిపించవలెనని సలహా నిచ్చారు.

అధ్యక్షప్రసంగం

తర్వాత అధ్యక్షులవారు శ్రీయుత ఆర్. సూర్యనారాయణరావుగారు తాము ఈ సభాధ్యక్షత వహించుటకు కారకులైన శ్రీయుత శ్రీమన్నారాయణ చౌదరిగారికి తమ వందనము లర్పించారు.

ఈ సహకారస్టోర్సు, ఈ కొద్ది కాలములో యింత అభివృద్ధిమార్గమును పొందుటకు కారణములు, నల్లమార్కెటు, ఎక్కువధరలు, వస్తువులుదాచుట. అందువల్లనే ఈ సహకారసంఘముల ప్రయోజకత్వము ప్రజలును, ప్రభుత్వమువారును గుర్తెరిగినారని చెప్పారు. ఈ యుద్ధసమయములో మద్రాసుపట్టణములో సహకార స్టోర్సు సంఘములు యే విధముగా ప్రజలకు సహాయము చేయుచున్నవో విశదీకరించి చెప్పారు. ఈ సహకారసంఘములను గూర్చి చాలమంది వర్తకులు ఇతరులు, తిరస్కారభావములతో మాటలాడుచుండుట వినియుండవచ్చునని యు, కాని సహకారశాఖయొక్క ఉద్దేశములు మహోన్నతమైనవి గనుక పాటింపకూడదని చెప్పారు. ఒకవేళ తప్పులున్న క్రమేణ సరిదిద్దుకొనవచ్చునని చెప్పారు. ఏయే విధముగా సహకార స్టోర్సులద్వారా వ్యాపారము అభివృద్ధియైనదో, యే విధముగా ప్రజలు ఉత్సాహభరితులయ్యారో, శ్రీ రావుగారు కరతలామలకముగా చెప్పారు. యుద్ధానంతరము కూడా ఈ సంస్థ నిలబడవలెనన్న, ఈ పేర్లు పెట్టుబడి ఎక్కువచేసి, రిజర్వుఫండును ప్రోగుచేసి, మంచి ఆర్థికపరిస్థితులు కలుగచేయవలెనని సూచించారు. ప్రాథమికసంఘమునకు కేంద్ర సంఘమునకు అన్యోన్యత బాగుగా యేర్పడవలెననియు, రిజిస్ట్రారుగారు శాశ్వత సిబ్బందిని ఈ శాఖకు మంజూరు చేయవలెననియు విన్నవించారు. ప్రభుత్వమువారు ఈ సహకారసంఘములకు కంట్రోలు వస్తువులేగాక, ఇతర వస్తువులను కూడా పంపిణీ చేయునట్లు చూడవలెనని కోరారు.

అధ్యక్షుని ఉపన్యాసము తరువాత వచ్చిన ప్రతినిధులకు తేనీటివిందు యివ్వబడెను. (స్వ. వి.)

సిద్ధ మకరధ్వజ మాత్రలు:—బలహీనత, క్షయ మొ॥ దానికి 40 మా॥ రు. 15-0-0
వసంతకుసుమాకరం మాత్రలు:— మధుమేహము, అతిమూత్రము మొ॥ దానికి 60 మా॥ రు. 15-0-0
ఆనందసుధ:—నపుంసకత్వాదులకు 8 బా॥ రు. 3/-
పూర్ణచంద్రోదయం మాత్రలు:— బలహీనతకు, వీర్యవృద్ధికి 40 మా॥ రు. 10-0-0
స్త్రీసుధ:—స్త్రీ నపుంసకత్వాదులకు 60 మా॥ రు. 4
ఆరోగ్యసుధ:—నపుంసక మేహ వ్యాధులకు 60 మా॥ రు. 4
మానవధ యింకను 250 రకముల మందులును మా గ్రంథములును ఎల్లప్పుడునూ సిద్ధముగావుండును

Dr. శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి, (ఎం. ఎస్. ఎం. రైల్వే.

ఇండస్ట్రియల్ సప్లయిస్
సంతుసపేట - బెంగుళూరు సిటీ.
డీలర్సు:—

డ్రగ్సులు, కెమికల్సు, పారిశ్రామిక వ్యాపాయక పనులకు కావలసిన రసాయనములు. యెలెక్ట్రిక్ మోటార్లు పరికరములు. యిండస్ట్రియల్ ఆయిల్సు, గ్రీసు, మోటార్ & బస్ ఆయిల్సు, గ్రీసు, వాటర్ ప్రూఫ్ గుడ్డ, టార్పాలిన్సు, మెషినరీ, మెషిన్ పనిముట్లు. తోలు, బొచ్చు, కొన్వాసు బెల్టింగులు. వర్కుషాపు సామానులు. గ్లాసు షీసాలు. బుడ్లు. అన్ని పరిశ్రమలకు కుడి వస్తువులు.

వివరములకు వ్రాసి కనుగొనుడు.

505
రత్నా సోప్
ముఖమునకు కాంతి నిచ్చును

రత్నా టాయిలెట్ వర్క్సు,
నెం 3. సీనుముదలి వీధి, జి.టి. మదరాసు.

వేజీలు వస్తుగుణప్రకాశిక వెల
1168 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వానుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పదౌషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపుపెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిన.

"బైసురేటెడ్" మెగ్నీషియా

BISMAG
REGD TRADE MARK

(సంగ్రహంగా "బిస్మాగ్")
ఇప్పటి 'బిస్మాగ్' కార్టన్‌కు బదులు యుద్ధసమయపు ప్యాకింగులో అమ్మబడును. ప్రతిసీసామీద 'బిస్మాగ్' సీలు చూచుకొనుడు.

ఖరీదు: చిన్నపైజు కు రు. 1-2-0, పెద్దపైజుకు రు. 2-4-0 కంటె హెచ్చు యివ్వవద్దు.

భోజనవేళకు

ఉసూరు మంటూవుంటారా, సంతోషంగా వుంటారా? ఈ ఉదయం లేచేసరికల్లా వున్నది? మీ కడుపు కోసమన్నా "బైసురేటెడ్" మగ్నీషియా "Bisurated" Maguesia అలవాటుచేసుకొనుడు. భోజనవేళకు, ఒక చెమిచాడు కొద్దిగా నీళ్లలో వేసి పుచ్చుకొనుడు. లేక 4, 5 బిళ్లలను వేసుకొనుడు. అప్పటికే కూడుకొనిన అధిక ఆమ్లాన్ని సమపరచి కడుపుమంటను నయం చేయును. నేడే ప్రారంభించండి. No. 9

బిస్మాగ్ లిమిటెడ్,
బ్రేడన్ రోడ్డు, లండన్, ఎన్. 16.

వెంటనే మీరు సుఖముగానుందురు

నవంబర్ 3 విడుదల

★ లక్ష్మీకాంత ★ జె. జె. వాడ ★

★ జయట్కిషన్ ★ రాజమండ్రి

పక్షిరాజా వారి
జగతలప్రతాపన్
తమిళటాకి

NARASU PICTURES CIRCUIT
MADRAS & BEZWADA

N44

P.S.M.&Co. JE4

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press,
7 Thambu Chetty St., Madras